ప్రజా రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No:/2023/87888

పాత్రికేయులు కావలెను
తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న ప్రజా రిపబ్లిక్ తెలుగు దినపత్రికలో తెలుగు రాష్ట్రాలలో బ్యూరోలు, జిల్లా స్టాపర్లు, నియోజకవర్గ మరియు మండల స్థాయి పాత్రికేయులు కావలెను.
ఆసక్తి గలవారు సంప్రదించండి
9948814188 9985876888

Published From Nandyal : Cerculated in Nandyal,Kurnool,Kadapa,tirupathi,Prakasam, Krishna,Guntur,Nellore and All Districts

సంపుటి - 02 సంచిక -198 | పేజీలు - 8 వెల - 03/- | సోమవారం 27 అక్టోబర్ 2025

# ముంచుకొస్తోన్న 'మొంథా'



### ఏపీలోని 7 జిల్లాలకు రెడ్ అలర్ట్ జారీ

**బంగాళాఖాతంలో బలపడిన తీవ్ర వాయుగుండం**
**మరికొన్ని జిల్లాలకు ఆరెంజ్, ఎల్లో అలర్ట్ హెచ్చరికలు**
**అక్టోబర్ 28న కాకినాడ వద్ద తీరం దాటనున్న మొంథా తుపాను**
**తీరం దాటే సమయంలో గంటకు 110 కి.మీ వేగంతో గాలులు**
**మత్స్యకారులు వేటకు వెళ్లవద్దని అధికారుల సూచన**

అమరావతి, **అక్టోబర్, 26,(రిపబ్లిక్ న్యూస్):** బంగాళాఖాతంలో ఏర్పడిన 'మొంథా' తుపాను ప్రభావంతో ఆంధ్రప్రదేశ్‌లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురవనున్నాయి. ఈ నేపథ్యంలో వాతావరణ శాఖ రేపు (అక్టోబర్ 27) రాష్ట్రంలోని ఏడు జిల్లాలకు రెడ్ అలర్ట్ జారీ చేసింది. పొట్టిశ్రీరాములు నెల్లూరు, ప్రకాశం, బాపట్ల, కృష్ణా, పశ్చిమ గోదావరి, కోనసీమ, కాకినాడ జిల్లాల్లో అత్యంత భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హెచ్చరించింది. ఈ ప్రాంతాల్లో బలమైన ఈదురుగాలులు వీస్తాయని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించింది. రాష్ట్రంలోని మరో 16 జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ చేశారు. చిత్తూరు, తిరుపతి, అన్నమయ్య, కడప, నంద్యాల, పల్నాడు, గుంటూరు, ఎన్టీఆర్, ఏలూరు, తూర్పు గోదావరి, అల్లూరి, అనకాపల్లి, విశాఖపట్నం, పార్వతీపురం, విజయనగరం, శ్రీకాకుళం జిల్లాల్లో అతి భారీ వర్షాలు కురుస్తాయని తెలిపారు. శ్రీ సత్యసాయి, అనంతపురం, కర్నూలు జిల్లాలకు ఎల్లో అలర్ట్ ప్రకటించారు. ఈ జిల్లాల్లోనూ భారీ వర్షాలు పడే అవకాశం ఉందని పేర్కొన్నారు.

మిగతా 2లో.

## మొంథాను ఎదుర్కొందాం

**మచిలీపట్నం నుంచి కాకినాడ వరకు తీవ్ర ప్రభావం**
**ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలించాలి**
**ఆస్తి, ప్రాణ నష్టం జరగకుండా చర్యలు తీసుకోవాలి**
**ప్రజలకు ముందస్తు హెచ్చరికలు పంపాలి**
**ప్రతి విభాగం సమన్వయం చేసుకోవాలి**
**సీఎం చంద్రబాబు నిర్దేశం... టెలీకాన్ఫరెన్స్**

2లో.



## భారత్-ఆసియాన్ బంధం దృఢమైనది

**వర్చువల్ ప్రసంగంలో మోడీ**

2లో.



## జూబ్లీహిల్స్‌లో ప్రచారానికి సీఎం రేవంత్

**రేపు యూసఫ్‌గూడ పోలీస్ గ్రౌండ్స్‌లో సభ**
**30, 31న.. నవంబరు 4, 5 తేదీల్లో రోడ్‌షోలు!**
**ఉప ఎన్నికను ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి**



హైదరాబాద్, **అక్టోబర్, 26,(రిపబ్లిక్ న్యూస్):** జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్నారు. ఇక్కడ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్‌యాదవ్‌ను గెలిపించే బాధ్యతను భుజాన వేసుకున్న ఆయన.. స్వయంగా ప్రచారంలోకి దిగుతున్నారు.

మిగతా 2లో.

## నక్సల్ ఉద్యమానికి మరో ఎదురుదెబ్బ...

**లొంగిపోయిన 21 మంది మావోయిస్టులు**



**దేశంలో మావోయిజం అంతం అవుతోందన్న ప్రధాని మోదీ**
**అదే రోజు ఛత్తీస్‌గఢ్‌లో లొంగిపోయిన 21 మంది మావోయిస్టులు**
**లొంగిపోయిన వారిలో కీలక డివిజన్ కమిటీ సభ్యులు**
**ఏకే-47 సహా 18 అత్యాధునిక ఆయుధాల అప్పగింత**
**ప్రభుత్వ 'పూనా మర్గం' పునరావాస విధానం సత్ఫలితాలు**

2లో.

# ప్రైవేట్ బస్సులంటేనే జంకుతున్న జనం..

### కర్నూలు బస్సు ప్రమాదం ఎఫెక్ట్.. ఆర్టీసీకి పెరిగిన ఆదరణ

- కర్నూలు బస్సు ప్రమాదంతో భారీగా తగ్గిన ప్రైవేట్ టికెట్ ధరలు
- పలువురు టికెట్లు రద్దు.. బోసిపోయిన బుకింగ్ కౌంటర్లు
- డ్రైవర్లను ఆరా తీస్తూ, జాగ్రత్తగా నడపాలని ప్రయాణికుల విజ్ఞప్తి
- 'సురక్షిత ప్రయాణం' అంటూ టీఎస్ఆర్టీసీ ప్రత్యేక ప్రచారం

హైదరాబాద్, **అక్టోబర్, 26,(రిపబ్లిక్ న్యూస్):** కర్నూలు జిల్లాలో వేమూరి కావేరి ట్రావెల్స్‌కు చెందిన బస్సు దగ్ధమైన ఘటన ప్రైవేట్ ట్రావెల్స్‌పై తీవ్ర ప్రభావం చూపుతోంది. ఈ దుర్ఘటన భయంతో ప్రయాణికులు ప్రైవేట్ బస్సుల వైపు చూసేందుకే జంకుతున్నారు. హైదరాబాద్ నుంచి ఏపీ, బెంగళూరు, ఇతర ప్రాంతాలకు వెళ్లే సర్వీసుల టికెట్ ధరలు ఒక్కసారిగా పడిపోయాయి.



మిగతా 2లో.



## వైసీపీ రాష్ట్రవ్యాప్త ఆందోళనలు వాయిదా

**బంగాళాఖాతంలో మొంథా తుపాను**
**అక్టోబర్ 28న జరగాల్సిన వైసీపీ ర్యాలీలు నవంబర్ 4కి మార్పు**
**ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించిన వైఎస్ జగన్**

అమరావతి, **అక్టోబర్, 26,(రిపబ్లిక్ న్యూస్):** బంగాళాఖాతంలో 'మొంథా' తుపాను కారణంగా వైసీపీ తన రాష్ట్రవ్యాప్త ఆందోళన కార్యక్రమాలను వాయిదా వేసింది. ప్రభుత్వ వైద్య కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా అక్టోబర్ 28న తలపెట్టిన నిరసన ర్యాలీలను నవంబర్ 4వ తేదీన నిర్వహించనున్నట్లు పార్టీ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపింది

మిగతా 2లో.

## బీహార్ ప్రచారానికి కాంగ్రెస్ సిద్ధం...

**సోనియా, రాహుల్‌తో స్టార్ క్యాంపెయినర్ల జాబితా విడుదల**



2లో.

## సమాజానికి ప్రమాదకరంగా వైసీపీ 'బ్లూ బ్యాచ్'

- వైసీపీ అనుబంధ సోషల్ మీడియాపై మంత్రి లోకేశ్ తీవ్ర విమర్శలు
- పక్క రాష్ట్రం వీడియోను అరకులో జరిగిందంటూ తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆగ్రహం

అమరావతి, **అక్టోబర్, 26,(రిపబ్లిక్ న్యూస్):** ఓ అంశంలో సోషల్ మీడియా వేదికగా జరుగుతున్న ప్రచారంపై రాష్ట్ర ఐటీ, మానవ వనరుల శాఖ మంత్రి నారా లోకేశ్ తీవ్రస్థాయిలో మండిపడ్డారు. పొరుగు రాష్ట్రంలోని ఒక గురుకుల పాఠశాలలో 2023లో జరిగిన ఘటనకు సంబంధించిన వీడియోను,

మిగతా 2లో.



## రాష్ట్రంలో రౌడీషీటర్ల పాలన

**రాష్ట్రాన్ని దోచుకుంటున్న రేవంత్‌రెడ్డి కుటుంబం, మంత్రులు: కేటీఆర్**

హైదరాబాద్, **అక్టోబర్, 26,(రిపబ్లిక్ న్యూస్):** రాష్ట్రంలో రౌడీషీటర్ల పాలన నడుస్తోందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ దుయ్యబట్టారు. సీఎం రేవంత్‌రెడ్డి, ఆయన కుటుంబం, మంత్రులు రాష్ట్రాన్ని దోచుకుంటున్నారని ఆరోపించారు. ఆదివారం తెలంగాణ భవన్‌లో జరిగిన కార్యక్రమంలో హోటల్స్ యూనియన్ కార్మిక నాయకులు పలువురు బీఆర్ఎసలో చేరారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. బ్రతుకుదెరువు కోసం హైదరాబాద్‌కు వచ్చిన కార్మికులను బీఆర్ఎస్ ఎటువంటి ఇబ్బంది కలిగించలేదన్న విషయాన్ని గుర్తు చేశారు. మంత్రి ఓఎస్డీ తుపాకీతో బెదిరించారని మంత్రి ఇంటికి పోలీసులు వెళ్లారని.. ఆ సమయంలో మంత్రి కూతురు బయటకు వచ్చి తుపాకీ ఇచ్చిందే రేవంత్‌రెడ్డి అని చెప్పారని అన్నారు. మంత్రి భర్తే తుపాకీ ఇచ్చారని పోలీసులు అంటున్నారని చెప్పారు.



మిగతా 2లో.

# ముంచుకొస్తోన్న మొంథా

(మొదటి పేజి తరువాయి)

ఆగ్నేయ బంగాళాఖాతంలో కొనసాగుతున్న తీవ్ర వాయుగుండం మరింత బలపడి పశ్చిమ-వాయవ్య దిశగా కదులుతోంది. ఇది రాబోయే 24 గంటల్లో 'మొంథా' తుపానుగా మారే అవకాశం ఉందని భారత వాతావరణ విభాగం వెల్లడించింది. ప్రస్తుతం ఈ వాయుగుండం కాకినాడకు ఆగ్నేయంగా 830 కిలోమీటర్ల దూరంలో కేంద్రీకృతమై ఉంది.

ఈ తుపాను అక్టోబర్ 28వ తేదీ సాయంత్రం లేదా రాత్రి సమయంలో మచిలీపట్నం, కళింగపట్నం మధ్య కాకినాడ సమీపంలో తీరం దాటే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు. తీరం దాటే సమయంలో గంటకు 90 నుంచి 100 కిలోమీటర్ల వేగంతో బలమైన గాలులు వీస్తాయని, గరిష్ఠంగా గాలి వేగం 110 కిలోమీటర్లకు చేరుకోవచ్చని అధికారులు హెచ్చరించారు. తుపాను హెచ్చరికల నేపథ్యంలో అధికార యంత్రాంగం అప్రమత్తమైంది.

మొంథా తుఫాన్ రాష్ట్రంపై తీవ్ర ప్రభావం చూపే అవకాశం ఉండటంతో అధికార యంత్రాంగాన్ని సీఎం చంద్రబాబు అప్రమత్తం చేశారు. ఈనెల 27, 28, 29తేదీల్లో తీర ప్రాంత జిల్లాల్లో భారీ నుంచి అతిభారీ వర్షాలు, తీవ్రమైన గాలులు వీస్తాయని వాతావరణ శాఖ జారీ చేసిన హెచ్చరికల నేపథ్యంలో ఆదివారం అధికారులతో సీఎం టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. వాయుగుండం 28నాటికి తీవ్ర తుఫాన్‌గా మారుతుందని, ఈ సమయంలో ఎక్కడా, ఎటువంటి ఆస్తి, ప్రాణ నష్టం జరగకుండా చర్యలు తీసుకోవాలని అధికారులకు నిర్దేశించారు. మొంథా తుఫాన్‌ను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు వివిధ జిల్లాలకు ఇప్పటికే ప్రత్యేక అధికారులను నియమించామని, ప్రతి శాఖ, ప్రతి విభాగం సమన్వయంతో పని చేయాలని చంద్రబాబు స్పష్టం చేశారు. తుఫాన్ నుంచి ప్రజల ఆస్తి, ప్రాణ, మౌలిక సదుపాయాల రక్షణకు ప్రభుత్వ యంత్రాంగం బాధ్యత తీసుకోవాలని ఆదేశించారు. మచిలీపట్నం నుంచి కాకినాడ వరకు తుఫాన్ తీవ్ర ప్రభావం చూపిస్తుందని, ఎప్పటికప్పుడు ప్రజల్ని అప్రమత్తం చేసేలా సమాచార వ్యవస్థలు సిద్ధంగా ఉండాలని సీఎం సూచించారు. ఎస్ఎంఎస్ అలెర్ట్స్, సోషల్ మీడియా, ఐవీఆర్ఎస్ కాల్స్, వాట్సాప్‌ల ద్వారా ప్రజలకు ముందస్తు హెచ్చరికలు పంపాలన్నారు. గ్రామస్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు తుఫాన్ ప్రభావంపై సమాచారం వేగంగా చేరవేసి, నష్ట నివారణ చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. ఎన్డీఆర్ఎఫ్ బృందాలు ఇప్పటికే తీర ప్రాంత జిల్లాల్లో మోహరించాయన్న సీఎం.. తుఫాన్‌పై ప్రెడిక్టివ్ మోడల్, రియల్ టైమ్ డేటా ఆధారంగా విశ్లేషణ చేస్తున్నామన్నారు. రిజర్వాయర్లు, ఇరిగేషన్ ప్రాజెక్టుల్లో నీటి మట్టాలను నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు.

రాష్ట్రవ్యాప్తంగా 27వేల సెల్‌ఫోన్ టవర్లును డీజిల్ జనరేటర్లతో సిద్ధం చేశామని చెప్పారు. విద్యుత్, టెలికం, తాగునీటి సరఫరా వ్యవస్థకు ఎలాంటి అంతరాయం లేకుండా కొనసాగేలా చర్యలు తీసుకోవాలని నిర్దేశించారు. సముద్ర తీర ప్రాంత ప్రజలను తక్షణమే సమీపంలోని తుఫాన్ రక్షణ కేంద్రాలకు తరలించి, పునరావాసం కల్పించాలని ఆదేశించారు. తుఫాన్ తీవ్రతను బట్టి విద్యాసంస్థలకు కలెక్టర్లు సెలవులు ప్రకటించాలని సూచించారు. రహదారులు, చెరువులు, కాలువ గట్లు కోతకు గురైతే తక్షణం మరమ్మతులు చేసేలా ఏర్పాట్లు చేసుకోవాలని, చెట్లు కూలిపోయినా, కొమ్మలు విరిగిపడినా వాటిని తొలగించడానికి అవసరమైన క్రేన్లు, జేసీబీలు ప్రతి సబ్ డివిజన్ స్థాయిలో సిద్ధం చేయాలని, డ్రోన్ల ద్వారా సహాయక చర్యలు చేపట్టేలా సిద్ధంగా ఉండాలని ఆదేశించారు. మరోవైపు పంట నష్టం వివరాలను స్పష్టంగా తెలుసుకునేలా వ్యవసాయ శాఖ, ఆర్టీజీఎస్ వ్యవస్థ సమన్వయంతో పని చేయాలని అధికారులను చంద్రబాబు ఆదేశించారు. ఇంకా సముద్రంలోనే ఉన్న 82 మెకనైజ్డ్ పడవలు, 37 మోటరైజ్డ్ పడవలను సురక్షితంగా తీరానికి రప్పించే చర్యలు తీసుకోవాలన్నారు. తుఫాన్ రక్షణ చర్యలపై ఇప్పటికే 11సార్లు సమీక్షా సమావేశాలు నిర్వహించామని అధికారులు తెలిపారు. అత్యవసర పరిస్థితుల్ని ఎదుర్కొనేందుకు జాతీయ రహదారులపై వాహనాలు సిద్ధం చేశామని చెప్పారు. రాష్ట్రవ్యాప్తంగా 851 జేసీబీలు, క్రేన్లు సిద్ధంగా ఉంచామని వివరించారు.

**ఉద్యానశాఖ డైరెక్టరేట్‌లో హెల్ప్‌లైన్**

మొంథా తుఫాన్ నేపథ్యంలో ఉద్యాన రైతుల కోసం గుంటూరులోని డైరెక్టరేట్‌లో కంట్రోల్ రూమ్‌ను ఏర్పాటు చేసినట్లు ఉద్యానశాఖ డైరెక్టర్ శ్రీనివాసులు తెలిపారు. ఉద్యాన తోటలకు నష్టం జరిగితే సూచనలు, సలహాల కోసం హెల్ప్‌లైన్ నంబరు 0863-2216470లో సంప్రదించాలని కోరారు. అధిక వర్షాల వల్ల పండ్ల తోటలు దెబ్బతినకుండా రైతులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. వాన నీటిని తీసేసి, బూస్టర్ డోస్‌గా శాస్త్రవేత్తల సిఫారసు మేరకు ఎరువులు వేసుకోవాలని సూచించారు. గత వారంలో అధిక వర్షాల కారణంగా 21 జిల్లాల్లో 15 మండలాల్లో 23 గ్రామాల్లో 283 హెక్టార్లలో ఉద్యాన పంటలు దెబ్బతిన్నట్లు ప్రాథమికంగా అంచనా వేసినట్లు తెలిపారు.

# ప్రైవేట్ బస్సులంటేనే జంకుతున్న జనం..

(మొదటి పేజి తరువాయి)

శనివారం ఈ మార్పు స్పష్టంగా కనిపించింది.

ప్రమాదానికి ముందు గురువారం హైదరాబాద్ నుంచి కావలికి రూ. 1800 వసూలు చేసిన కావేరి ట్రావెల్స్, ఘటన తర్వాత అదే టికెట్‌ను రూ. 1100 తగ్గించింది. ఇతర ప్రైవేటు ఆపరేటర్లు సైతం ధరలను తగ్గించారు. సాధారణంగా రూ. 2000 ఉండే హైదరాబాద్-వెల్లూర్ టికెట్‌ను రూ. 1500కే విక్రయించారు. అయినప్పటికీ, వేమూరి కావేరి ట్రావెల్స్ బస్సుల్లో ప్రయాణించేందుకు ఎవరూ ఆసక్తి చూపలేదు. ఇప్పటికే బుక్ చేసుకున్న వారిలో చాలామంది టికెట్లను రద్దు చేసుకోగా, కొత్త బుకింగ్‌లు దాదాపుగా నిలిచిపోయాయి. దీంతో శనివారం పలు ప్రైవేట్ ట్రావెల్స్ బుకింగ్ కౌంటర్లు ప్రయాణికులు లేక వెలవెలబోయాయి. చాలా బస్సులు సగం సీట్లతోనే సర్వీసులు నడపాల్సి వచ్చింది.

ప్రయాణికుల్లో పెరిగిన భయాందోళన

కర్నూలు ఘటనతో ప్రయాణికుల్లో తీవ్ర భయాందోళన నెలకొంది. బస్సులు ఎక్కే ముందు ప్రయాణికులు డ్రైవర్ల గురించి, వారి అనుభవం గురించి నిర్వాహకులను ప్రశ్నిస్తున్నారు. బస్సులో మండే స్వభావం ఉన్న బ్యాటరీలు లేదా ఇతర పార్శిళ్లు ఉన్నాయా అని ఆరా తీస్తున్నారు. బస్సు ఎక్కాక కూడా, "బాబూ.. దయచేసి జాగ్రత్తగా నడపు" అని డ్రైవర్లను వేడుకుంటున్న దృశ్యాలు కనిపించాయి. మరోవైపు, ప్రైవేట్ ట్రావెల్స్ నిర్వాహకులు కూడా అప్రమత్తమయ్యారు. ఫిట్‌నెస్ సరిగా లేని బస్సులను రోడ్లపైకి తీస్తే అధికారులు సీజ్ చేస్తారనే భయంతో చాలా సర్వీసులను రద్దు చేసుకున్నారు. ప్రయాణికుల లగేజీని, పార్శిళ్లను క్షుణ్ణంగా తనిఖీ చేస్తున్నారు. నిబంధనలకు విరుద్ధంగా ఎలాంటి వస్తువులను అనుమతించబోమని స్పష్టం చేస్తున్నారు.

ఆర్టీసీ వైపు ప్రజల మొగ్గు

ప్రైవేట్ బస్సుల్లో భద్రతపై నెలకొన్న అనుమానాలతో ప్రయాణికులు ప్రభుత్వ రంగ ఆర్టీసీ వైపు మొగ్గు చూపుతున్నారు. ముఖ్యంగా తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ ఆర్టీసీ సర్వీసులకు ఆదరణ పెరిగింది. శనివారం బెంగళూరు, విజయవాడ మార్గాల్లో ఆర్టీసీ బస్సుల్లో టికెట్ బుకింగ్‌లు గణనీయంగా పెరిగాయి. ఈ అవకాశాన్ని అందిపుచ్చుకునేందుకు తెలంగాణ ఆర్టీసీ తమ స్లీపర్ బస్సులను ప్రమోట్ చేస్తోంది. "సురక్షితమైన, సుఖవంతమైన ప్రయాణానికి ఆర్టీసీని ఎంచుకోండి" అంటూ తమ స్లీపర్ బస్సుల ఫొటోలతో 'ఎక్స్'లో ప్రచారం చేస్తోంది.

# నక్సల్ ఉద్యమానికి మరో ఎదురుదెబ్బ.

## లొంగిపోయిన 21 మంది మావోయిస్టులు

**న్యూఢిల్లీఅక్టోబర్, 26,(రిపబ్లిక్ న్యూస్):** దేశంలో మావోయిజం ముగింపు దశకు చేరుకుందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 'మన్ కీ బాత్' 127వ ఎపిసోడ్‌లో వ్యాఖ్యానించిన రోజే, ఛత్తీస్‌గఢ్‌లో ఒక కీలక పరిణామం చోటుచేసుకుంది. కంకేర్ జిల్లాలోని అంతాగఢ్‌లో 21 మంది కీలక మావోయిస్టులు ఆదివారం పోలీసుల ఎదుట లొంగిపోయారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న 'పూనా మర్గం' పునరావాస విధానం సత్ఫలితాలు ఇస్తుండటంతో ఈ లొంగుబాట్లు పెరుగుతున్నాయి.లొంగిపోయిన వారిలో నలుగురు డివిజన్ వైస్ కమిటీ సభ్యులు (డీవీసీఎం), తొమ్మిది మంది ఏరియా కమిటీ సభ్యులు (ఏసీఎం), ఎనిమిది మంది పార్టీ సభ్యులు ఉన్నారు. వీరిలో 13 మంది మహిళలు ఉండటం గమనార్హం. కేశ్‌కల్ డివిజన్‌లో కీలకమైన డివిజన్ కమిటీ కార్యదర్శి ముఖేష్ కూడా లొంగిపోయిన వారిలో ఉన్నారు. వీరంతా ఏళ్లుగా అంతాగఢ్ ప్రాంతంలో హింసాత్మక ఘటనలకు పాల్పడుతూ క్రియాశీలంగా ఉన్నారు.

ఆదివారం ఉదయం బర్రెబెడ గ్రామం నుంచి పోలీసుల బృందం వీరిని స్థానిక క్యాంపునకు తీసుకొచ్చింది. వీరు తమ వెంట ఏకే-47 రైఫిళ్లు మూడు, సెల్ఫ్-లోడింగ్ రైఫిల్స్ (ఎస్ఎల్ఆర్) నాలుగు, రెండు ఇన్సాస్ రైఫిల్స్, ఆరు .303 రైఫిల్స్‌తో పాటు మొత్తం 18 అత్యాధునిక ఆయుధాలను పోలీసులకు అప్పగించారు. వీటి విలువ బ్లాక్ మార్కెట్‌లో రూ. 10 లక్షలకు పైగా ఉంటుందని అధికారులు అంచనా వేశారు. సరిగ్గా ఒకరోజు ముందే కమ్టేడా క్యాంపులో 50 మంది నక్సలైట్లు లొంగిపోవడం గమనార్హం.ఈ పరిణామంపై రాష్ట్ర ముఖ్యమంత్రి విష్ణుదేవ్ సాయ్ 'ఎక్స్' వేదికగా స్పందించారు. ""పూనా మర్గం - పునరుజ్జీవనానికి పునరావాసం' కార్యక్రమం బస్తర్‌లో మావోయిస్టుల ప్రజా వ్యతిరేక సిద్ధాంతాన్ని కూల్చివేసి, శాంతి, అభివృద్ధికి కొత్త శకాన్ని ప్రారంభించింది. మావోయిస్టుల తప్పుడు వాగ్దానాలతో దారితప్పిన యువత ఇప్పుడు అభివృద్ధి బాట పడుతున్నారు. తుపాకులు వీడి అభివృద్ధి వైపు రావడం గొప్ప మార్పు" అని ఆయన పేర్కొన్నారు.ప్రధాని నరేంద్ర మోదీ దార్శనికత, కేంద్ర హోంమంత్రి అమిత్ షా వ్యూహాత్మక మార్గదర్శకత్వంతోనే ఈ మార్పు సాధ్యమైందని సీఎం తెలిపారు. బస్తర్ ప్రజల్లో ప్రభుత్వంపై విశ్వాసం పెరిగిందని, మావోయిస్టుల ప్రభావం బలహీనపడిందని అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల 'డబుల్ ఇంజిన్' కృషితో 2026 మార్చి 31 నాటికి దేశాన్ని నక్సల్ రహితంగా మార్చేందుకు కట్టుబడి ఉన్నామని స్పష్టం చేశారు.ఛత్తీస్‌గఢ్ పోలీసుల గణాంకాల ప్రకారం, ఈ ఏడాది జనవరి 2025 నుంచి ఇప్పటివరకు రాష్ట్రవ్యాప్తంగా 1,200 మందికి పైగా మావోయిస్టులు లొంగిపోయారు. 900కు పైగా ఆయుధాలను అప్పగించారు. మావోయిస్టు సిద్ధాంతాలపై విరక్తి, పెరిగిన భద్రతా బలగాల పట్టు కారణంగానే లొంగుబాట్లు పెరిగాయని అధికారులు విశ్లేషిస్తున్నారు. లొంగిపోయిన వారికి వైద్య పరీక్షలు నిర్వహించి, వృత్తి శిక్షణ ఇచ్చి పునరావాసం కల్పించే ప్రక్రియను ప్రభుత్వం ప్రారంభించింది.

# బీహార్ ప్రచారానికి కాంగ్రెస్ సిద్ధం...

## సోనియా, రాహుల్‌తో స్టార్ క్యాంపెయినర్ల జాబితా విడుదల

**న్యూఢిల్లీఅక్టోబర్, 26,(రిపబ్లిక్ న్యూస్):** బీహార్ అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ ప్రచార కార్యక్రమాలను ముమ్మరం చేసింది. తొలి దశ ఎన్నికల కోసం 40 మంది స్టార్ క్యాంపెయినర్లతో కూడిన జాబితాను ఆదివారం విడుదల చేసింది. ఈ జాబితాలో కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, అగ్రనేతలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ వాద్రాలకు చోటు కల్పించింది.పార్టీ తరఫున ప్రచారం చేయనున్న ప్రముఖులలో కన్హయ్య కుమార్, స్వతంత్ర ఎంపీ పప్పూ యాదవ్ (రాజేష్ రంజన్) కూడా ఉన్నారు. వీరితో పాటు ఏఐసీసీ ప్రధాన కార్యదర్శులు కేసీ వేణుగోపాల్, భూపేష్ బఘేల్, సచిన్



పైలట్, రణ్‌దీప్ సుర్జేవాలా, సయ్యద్ నసీర్ హుస్సేన్ వంటి కీలక నేతలు బిహార్‌లో ప్రచారం నిర్వహించనున్నారు. రాజస్థాన్ మాజీ సీఎం అశోక్ గెహ్లోట్, హిమాచల్ ప్రదేశ్ ముఖ్యమంత్రి సుఖ్వీందర్ సింగ్ సుఖు, దిగ్విజయ్ సింగ్, అధిర్ రంజన్ చౌదరి, మీరా కుమార్, తారిఖ్ అన్వర్ కూడా ఈ జాబితాలో ఉన్నారు.

బీహార్ కాంగ్రెస్ వ్యవహారాల ఇన్‌చార్జి కృష్ణ అల్లవారపు, పీసీసీ అధ్యక్షుడు రాజేష్ రామ్, సీనియర్ నేతలు గౌరవ్ గొగోయ్, మహమ్మద్ జావేద్, అఖిలేశ్ ప్రసాద్ సింగ్ వంటి స్థానిక నేతలకు కూడా ప్రచార బాధ్యతలు అప్పగించారు. బీహార్ అసెంబ్లీ ఎన్నికలు నవంబర్ 6, 11 తేదీల్లో రెండు దశల్లో జరగనుండగా, నవంబర్ 14న ఓట్ల లెక్కింపు చేపడతారు. ఆర్జేడీ, కాంగ్రెస్, వామపక్షాలు భాగస్వాములుగా ఉన్న 'ఇండియా' కూటమి, తమ ముఖ్యమంత్రి అభ్యర్థిగా ఆర్జేడీ నేత తేజస్వి యాదవ్‌ను ఇప్పటికే ప్రకటించిన విషయం తెలిసిందే.

# సమాజానికి ప్రమాదకరంగా వైసీపీ 'బ్లూ బ్యాచ్'

(మొదటి పేజి తరువాయి)

తాజాగా అరకులో జరిగినట్లు చిత్రీకరిస్తూ దుష్ప్రచారం చేస్తున్నారని ఆయన ఆరోపించారు. ఇలాంటి ఫేక్ ప్రచారాలతో రాజకీయ లబ్ధి పొందాలనుకునే శక్తులు సమాజానికి అత్యంత ప్రమాదకరమని ఆయన 'ఎక్స్' ద్వారా హెచ్చరించారు. "తప్పుడు ప్రచారం ఆధారంగా రాజకీయం చేద్దామనుకుంటున్న 'బ్లూ బ్యాచ్' సమాజానికి ప్రమాదకరంగా మారిందనడంలో సందేహం లేదు. పక్క రాష్ట్రంలో ఒక గురుకుల పాఠశాలలో 2023 నాటి పరిస్థితికి సంబంధించిన ఒక వీడియోను తాజాగా అరకు లో జరిగినట్లు ఒక కథనం రాసి వైసీపీ అనుబంధ సోషల్ మీడియాలో విస్తృతంగా ప్రచారం చేస్తున్నారు.

ఇదే వార్తపై, ఇదే వీడియో పై రాష్ట్ర ప్రభుత్వం తరపున 'ఫ్యాక్ట్ చెక్' లో సంపూర్ణ వివరాలతో సమాచారం అందించినా కూడా కొద్ది రోజులు ఊరుకుని మళ్లీ అదే వీడియోతో తాజాగా తప్పుడు ప్రచారం ప్రారంభించారు. ఇలా తరచూ నేరాలకు పాల్పడేవారిని 'హ్యాబిచ్యువల్ అఫెండర్స్' (నేరాలు చేయడానికి అలవాటు పడ్డవారు) అంటారు. అందుకే అది ఒక రాజకీయ పార్టీనా, లేక హ్యాబిచ్యువల్ అఫెండర్స్ ముఠానా అనే అనుమానం వస్తున్నది. ఈ ఫేక్ ప్రచారాన్ని ప్రజలు ఎవరూ కూడా నమ్మవద్దు. ఇలాంటి తప్పుడు ప్రచారాలు చేసేవారిపై చర్యలు తీసుకోవలసిందిగా పోలీసులను వారిని కోరుతున్నాను" అని లోకేశ్ తన సోషల్ మీడియా పోస్టులో పేర్కొన్నారు.

# భారత్-ఆసియాన్ బంధం దృఢమైనది

## వర్చువల్ ప్రసంగంలో మోడీ

**న్యూఢిల్లీఅక్టోబర్, 26,(రిపబ్లిక్ న్యూస్):** ఆగ్నేయాసియా, తూర్పు ఆసియా దేశాలతో సంబంధాలను విస్తరించుకునేందుకు భారత్ అవలంబిస్తున్న యాక్ట్ ఈస్ట్ విధానానికి ఆసియాన్ సదస్సు మూల స్తంభమని ప్రధాని నరేంద్ర మోడీ తెలిపారు. ఆదివారం ప్రారంభమైన ఆసియాన్ సదస్సును ఉద్దేశించి ఆయన వర్చువల్‌గా ప్రసంగిస్తూ భారత్, ఆసియాన్ రెండూ కేవలం వాణిజ్య భాగస్వాములు మాత్రమే కావని, అవి సాంస్కృతిక భాగస్వాములు కూడా అని చెప్పారు. అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ విధించిన టారిఫ్ ఆంక్షలతో ప్రపంచ దేశాలు పలు సమస్యలు ఎదుర్కొంటున్న సమయంలో మోడీ ఈ వ్యాఖ్య చేశారు. 'ప్రపంచ జనాభాలో దాదాపుగా నాలుగో వంతుకు మనం ప్రాతినిధ్యం వహిస్తున్నాం. మనం కేవలం జనాభాను మాత్రమే పంచుకోవడం లేదు. సంస్కృతి, విలువలను కూడా గ్లోబల్ సౌత్‌లో మనం భాగస్వాములం' అని ఆయన అన్నారు. వివిధ అంశాలపై ఆసియాన్ దేశాలు కలసికట్టుగా పనిచేయాలని మోడీ సూచించారు. ఏ విపత్తులో అయినా ఆసియాన్ స్నేహితులకు అండగా ఉంటామని చెప్పారు. అది హెచ్ఏడీఆర్ కావచ్చుబ్లూ ఎకానమీ కావచ్చుసముద్ర భద్రత కావచ్చుభారత్ సహకారం వేగవంతంగా పెరుగుతోందని తెలిపారు. అందుకే తాము 2026ను ఆసియాన్-ఇండియా సముద్ర సహకార సంవత్సరంగా ప్రకటిస్తున్నామని అన్నారు. సాంస్కృతిక వారసత్వాన్ని పరిరక్షించేందుకు, ప్రజల మధ్య సంబంధాలను పెంచేందుకు కలసికట్టుగా కృషి చేస్తామని చెప్పారు. సదస్సును విజయవంతంగా నిర్వహిస్తున్నందుకు మలేషియా ప్రధాని అన్వర్ ఇబ్రహీంను మోడీ అభినందించారు. '21వ శతాబ్దం మనదే. భారత్, ఆసియాన్ శతాబ్దమే. ఆసియాన్ కమ్యూనిటీ విజన్-2045, వికసిత్ భారత్ 2047 లక్ష్యాలు మన మానవాళికి ఉజ్వల భవిష్యత్తును అందిస్తాయని నేను విశ్వసిస్తున్నాను' అని మోడీ తన వర్చువల్ సందేశంలో పేర్కొన్నారు.

# జూబ్లీహిల్స్‌లో ప్రచారానికి సీఎం రేవంత్

(మొదటి పేజి తరువాయి)

ఈ నియోజకవర్గం పరిధిలోని యూసఫగూడ పోలీసగ్రౌండ్స్‌లో ఈ నెల 28న తెలుగు ఫిల్మ్ ఇండస్ట్రీ ఎంప్లాయీస్ ఫెడరేషన్, 24 కార్మిక సంఘాల ఆధ్వర్యంలో సీఎం రేవంత్‌రెడ్డికి అభినందన సభ జరగనుంది. ఆయనతో పాటు మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావునూ సన్మానించనున్నారు. ఆ సభలో.. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలకు సంబంధించి సీఎం రేవంత్‌రెడ్డి ప్రసంగించనున్నట్లు సమాచారం. అలాగే ఈ నెల 30, 31 తేదీల్లోను మళ్లీ నవంబర్ 4, 5 తేదీల్లోనూ ఆయన రోడ్‌షోలు నిర్వహించనున్నట్లు పార్టీ వర్గాలు తెలిపాయి. వీటికి మధ్యలో బిహార్ ఎన్నికల ప్రచారానికీ ఆయన వెళ్లనున్నట్లు చెబుతున్నాయి. కాంగ్రెస్ ప్రభుత్వ 22 నెలల పాలనకు ఈ ఉప ఎన్నిక కొలమానంగా మారడం, ఇక్కడ గెలిస్తే దాని ప్రభావం జీహెచ్ఎంసీ ఎన్నికలపైనా పడే అవకాశమున్న నేపథ్యంలో సీఎం రేవంత్‌రెడ్డి ఈ ఎన్నికను ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్నారు.

# రాష్ట్రంలో రౌడీషీటర్ల పాలన

(మొదటి పేజి తరువాయి)

అలీబాబా దొంగల ముఠా లాగా.. రాష్ట్రంలో కాంగ్రెస్ పాలన తయారయిందని కేటీఆర్ విమర్శించారు. లిక్కర్ బాటిళ్ల స్టిక్కర్ కాంట్రాక్టు కోసం సీఎం అల్లుడు, మంత్రి కొడుకు పోటీపడ్డారని.. ఈ వ్యవహారంలో ఎవరికీ చెప్పలేక ఓ ఐఏఎస్ అధికారి రాజీనామా చేశారని తెలిపారు. జూబ్లీహిల్స్ ఎన్నికల్లో నేరచరిత్ర ఉన్న వాళ్లను, బెదిరింపులకు పాల్పడే వాళ్ళను గెలిపిస్తారా...? అని ప్రశ్నించారు. కాగా, జహీరాబాద్ మైనార్టీ గురుకులంలో చదివి వైద్య కళాశాలల్లో సీట్లు సాధించిన ఎంబీబీఎస్ విద్యార్థులను కేటీఆర్‌తో పాటు మాజీ మంత్రి హరీశ్‌రావు సత్కరించారు. జహీరాబాద్ గురుకులం నుంచి మాత్రమే 16 మంది ఎంబీబీఎస్ సీట్లు సాధించడం అభినందనీయమన్నారు. కాగా, విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ ఈనెల 29న అన్ని జిల్లాల కలెక్టరేట్లను ముట్టడించనున్నట్లు బీఆర్ఎసవిద్యార్థి విభాగం రాష్ట్ర అధ్యక్షుడు గెల్లు శ్రీనివాస్ ఆదివారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు.

# వైసీపీ రాష్ట్రవ్యాప్త ఆందోళనలు వాయిదా

(మొదటి పేజి తరువాయి)

.ఈ నేపథ్యంలో, తుపాను ప్రభావిత ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అవసరమైన జాగ్రత్తలు తీసుకోవాలని వైసీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి జగన్ విజ్ఞప్తి చేశారు. సహాయక, పునరావాస కార్యక్రమాల్లో స్థానిక ప్రజలకు అండగా నిలవాలని పార్టీ నాయకులు, కార్యకర్తలు, వలంటీర్లకు ఆయన పిలుపునిచ్చారు.మరోవైపు, తుపాను ముంచుకొస్తున్న వేళ రైతుల సంక్షేమం విషయంలో చంద్రబాబు ప్రభుత్వం ఘోర నిర్లక్ష్యం వహిస్తోందని మాజీ మంత్రి, వైసీపీ సీనియర్ నేత కాకాణి గోవర్ధన్ రెడ్డి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. నెల్లూరు, కర్నూలు, ఒంగోలు జిల్లాల్లో భారీ వర్షాలకు రైతులు తీవ్రంగా నష్టపోతున్నా, ప్రభుత్వం నుంచి కనీస హెచ్చరికలు గానీ, నివారణ చర్యలు గానీ లేవని ఆయన విమర్శించారు.వరి నాట్లు వేసిన తర్వాత మార్కెట్‌లో తీవ్రమైన యూరియా కొరత ఏర్పడిందని, ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయకపోవడంతో ఆకస్మిక వర్షాలకు పంట కొట్టుకుపోతుంటే రైతులు నిస్సహాయంగా చూడాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. "ఒక్క నెల్లూరు జిల్లాలోనే 2 లక్షల ఎకరాలకు పైగా పంట నష్టం వాటిల్లింది. కర్నూలు, ఒంగోలు పరిసర ప్రాంతాల్లో మరో లక్ష ఎకరాల పంట నీట మునిగింది. అసలు రాష్ట్రంలో వ్యవసాయ శాఖ మంత్రి ఉన్నారా లేదా రైతులకు జరుగుతున్న నష్టం ఆయనకు తెలుసా?" అని కాకాణి ప్రశ్నించారు.ఇప్పటికే మామిడి, పత్తి రైతులు భారీగా నష్టపోయారని, తాజా వర్షాలతో అదనంగా మరో 50,000 ఎకరాల్లో పంటలు దెబ్బతిన్నాయని ఆయన తెలిపారు. మొక్కజొన్న రైతులకు ఎకరాకు రూ.12,000 వరకు నష్టం వాటిల్లిందని, కృష్ణా, గోదావరి డెల్టా రైతులు తుపానుతో తీవ్ర ముప్పును ఎదుర్కొంటున్నారని అన్నారు. ఇంత నష్టం జరుగుతున్నా ప్రభుత్వం నుంచి పరిహారంపై ఎలాంటి ప్రకటన లేదని మండిపడ్డారు.

# కురుహిణ శెట్టి సంఘం ( కుర్ని సంఘం ) ఆధ్వర్యంలో బృందానికి ఘన సన్మానం





**ఎమ్మిగనూరు, అక్టోబర్, 26,(రిపబ్లిక్ న్యూస్):**
కర్ణాటక రాష్ట్ర కురుహిణ శెట్టి సంఘం (కుర్ని సంఘం) 2025%-%2026 సంవత్సర ఎన్నికల్లో విజయం సాధించిన బి. లింగేశ్వర్ బృందాన్ని బళ్లారి జిల్లా కురుహిణ శెట్టి సంఘం ఘనంగా సన్మానించింది. ఈ ప్రత్యేక కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కర్నూలు జిల్లా మాజీ పార్లమెంట్ సభ్యురాలు, ఎమ్మిగనూరు నియోజకవర్గ ఇన్‌చార్జ్ శ్రీమతి బుట్టా రేణుక హాజరై విజేత బృందానికి విజయ శుభాకాంక్షలు తెలిపారు. ఆమె సమాజ ఐక్యత, విద్యాభివృద్ధి, సేవా కార్యక్రమాలలో సభ్యుల పాత్రను అభినందించారు. శ్రీమతి బుట్టా రేణుక హాజరుతో కార్యక్రమం విశిష్టగతులు సంతరించుకుంది. ఈ సన్మాన కార్యక్రమానికి వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర చేనేత విభాగ ప్రధాన కార్యదర్శి మాచాని వెంకటేష్ , జిల్లా చేనేత విభాగ అధ్యక్షులు ఎంకె శివప్రసాద్ , ఎమ్మిగనూరు పట్టణ పార్టీ అధ్యక్షులు కామర్తి నాగేశప్ప మరియు అనేక సంఘ నాయకులు, ప్రాంతీయ ప్రముఖులు, సభ్యులు హాజరై విజేత బృందం నాయకత్వాన్ని అభినందించారు. విజయవంతమైన ఎన్నికల ఫలితాలతో సంఘ అభివృద్ధి పట్ల కొత్త ఉత్సాహం నెలకొన్నదని పలువురు నాయకులు పేర్కొన్నారు. కార్యక్రమం ముగింపులో పాల్గొన్న ప్రతి ఒక్కరు సంఘ ఏకతా బలాన్ని కాపాడుకుంటూ సమాజ అభివృద్ధికి కృషి చేయాలని సంకల్పించారు.

# కర్నూలులో పోలీసు ఆయుధాల ఓపెన్ హౌస్ ఎగ్జిబిషన్ ప్రారంభం

**అడిషనల్ ఎస్పీలు హుస్సేన్ పీరా, కృష్ణమోహన్ లు ప్రారంభం**

**అమరవీరుల వారోత్సవాల భాగంగా రెండు రోజుల పాటు కార్యక్రమం**

**పోలీసులు వినియోగించే ఆయుధాలపై విద్యార్థులకు అవగాహన**







**కర్నూలు క్రైమ్ ప్రతినిధి ( రిపబ్లిక్ న్యూస్ అక్టోబర్ 26)**
పోలీసు అమర వీరుల వారోత్సవాల భాగంగా, జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్, ఐపిఎస్ ఆదేశాల మేరకు ప్రతి ఏటా నిర్వహించే 'పోలీసు ఓపెన్ హౌస్' కార్యక్రమాన్ని ఆదివారం జిల్లా పోలీసు కార్యాలయంలో అడిషనల్ ఎస్పీలు హుస్సేన్ పీరా, కృష్ణమోహన్ లు ప్రారంభించారు. రెండు రోజుల పాటు (అక్టోబర్ 26, 27) ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు ఈ కార్యక్రమం జిల్లా పోలీసు కార్యాలయంలో కొనసాగనుంది. అడిషనల్ ఎస్పీ (అడ్మిన్) హుస్సేన్ పీరా మాట్లాడుతూ, పోలీసు విధుల్లో వినియోగించే ఆయుధాలు, పరికరాలపై విద్యార్థులకు అవగాహన కల్పించడం ఈ కార్యక్రమం ఉద్దేశ్యం. విద్యార్థులు చిన్న వయసులోనే పోలీసు వ్యవస్థను అర్థం చేసుకోవడం సమాజానికి మంచిదని," అన్నారు. ఏఆర్ అడిషనల్ ఎస్పీ కృష్ణమోహన్ మాట్లాడుతూ, అమరవీరుల వారోత్సవాలభాగంగా నిర్వహిస్తున్న ఈ ఓపెన్‌హౌస్ కార్యక్రమం ద్వారా విద్యార్థులు పోలీసు విభాగంవినియోగించే పరికరాలు, ఆయుధాల గురించి ప్రత్యక్షఅవగాహన పొందవచ్చు. ఏ పరిస్థితుల్లో ఏ ఆయుధాన్నివినియోగిస్తారో కూడా వివరిస్తున్నాం," అన్నారు.

**ప్రదర్శనలో ఉన్న ఆయుధాలు, పరికరాలు:**
22 రైఫిల్, .410 మస్కెట్, .303 రైఫిల్, .303 జీఎఫ్ రైఫిల్, .303 ఎల్ ఎమ్ జి, 7.62 ఎం.ఎం బార్, 7.62 ఎం.ఎం ఎస్ ఎల్ ఆర్, 5.56 ఎం.ఎం ఇన్సాస్ రైఫిల్, ఏకే-47, 9 ఎం.ఎం కార్బైన్, పిస్టల్స్, రివాల్వర్, 12 బోర్ గన్, మోర్టార్, యు.బి.జి.ఎల్, గ్రెనైడ్లు, టియర్ గ్యాస్ సెల్స్, బుల్లెట్ ప్రూఫ్ జాకెట్లు, బాంబ్ డిటెక్టర్, డ్రోన్ కెమెరాలు, స్పీడ్ గన్ మెషిన్, డ్రంకెన్ డ్రైవ్ బ్రీత్ ఎనలైజర్, బాడీవోన్ కెమెరాలు, బాంబ్ సూట్, వజ్ర వాహనం, పాల్కన్, డాగ్ స్క్వాడ్ తదితర పరికరాలు ప్రదర్శనలో ఉంచబడ్డాయి. కార్యక్రమంలో ఆర్ఐలు పోతలరాజు, జావేద్, నారాయణ, ఇతర ఆర్ఎస్ఐలు, పోలీసు సిబ్బంది మరియు నగరంలోని పలు విద్యాసంస్థల విద్యార్థులు పాల్గొన్నారు.

# చిన్న కారు రైతుల ఆదాయాన్ని పెంచడమే లక్ష్యం

## విస్తీర్ణ విభాగ డైరెక్టర్. డా. జి. శివ నారాయణ





**ఎమ్మిగనూరు, అక్టోబర్, 26, (రిపబ్లిక్ న్యూస్):**
మండలపరిధిలో బనవాసి కృషి విజ్ఞాన కేంద్రం లో ఆచార్య ఎన్.జీ. రంగ వ్యవసాయ విశ్వవిద్యాలయం విస్తరణ విభాగం డైరెక్టర్ డా. జి. శివనారాయణ కృషి విజ్ఞాన కేంద్రం, బనవాసిని సందర్శించారు.
ఈ సందర్శనలో భాగంగా, జాతీయ ఆహార భద్రతా పథకం (ఎన్ఎఫ్ఎస్ఎం %-% ఆయిల్ సీడ్స్) కింద రైతులకు వేరుశనగ విత్తనాల ఉచిత పంపిణీ కార్యక్రమం నిర్వహించబడింది. అదే విధంగా, షెడ్యూల్ కులాల ఉపప్రణాళిక ( ఎస్సి ఎస్ పి) కింద ఎంపికైన రైతులకు పనిముట్లు మరియు కోళ్ల పెంపకానికి కోళ్లను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాల ప్రధాన ఉద్దేశ్యం చిన్న రైతుల ఆదాయాన్ని పెంచడం, వ్యవసాయంలో విభిన్నతను ప్రోత్సహించడం, మరియు గ్రామీణ జీవనోపాధిని బలోపేతం చేయడం అని పేర్కొన్నారు.
తదనంతరం, అధిక సాంద్రత పద్ధతిలో పత్తి సాగు పై ఏర్పాటు చేసిన మూడు ప్రదర్శన క్షేత్రాలను సందర్శించారు. ఈ సందర్భంగా రైతులకు నూతన సాంకేతిక పద్ధతుల వినియోగం, నీటి వినియోగ సామర్థ్యం, మరియు కీటక నియంత్రణ చర్యల ప్రాముఖ్యతపై వివరించారు. డా. జి. శివనారాయణ గారు మాట్లాడుతూ " కృషి విజ్ఞాన కేంద్రాలు రైతులకు సాంకేతిక జ్ఞానాన్ని చేరవేస్తూ వ్యవసాయంలో మార్పు తీసుకొస్తున్నాయి. రైతులు ఇలాంటి ప్రదర్శనల ద్వారా నేర్చుకున్న పద్ధతులను తమ క్షేత్రాల్లో అనుసరిస్తే, దిగుబడులు గణనీయంగా పెరుగుతాయి" అని తెలిపారు. కృషి విజ్ఞాన కేంద్రం కార్యక్రమ సమన్వయకర్త డా. కె. రాఘవేంద్ర చౌదరి మాట్లాడుతూ, రైతులకు పంపిణీ చేసిన వేరుశనగ రకం టీసిజిఎస్ 1694 (విశిష్ట) గురించి వివరించారు. ఈ రకం అధిక దిగుబడి, సమాన పరిమాణపు గింజలు, తక్కువ గింజతొలుచు నష్టం, మరియు టిక్కా వ్యాధి వంటి సమస్యలకు నిరోధకత కలిగి ఉందని తెలిపారు. అలాగే విత్తన చికిత్స, ఎరువుల వినియోగం, మరియు సమగ్ర సస్యరక్షణ చర్యల గురించి రైతులకు అవగాహన కల్పించారు. రైతులు ఈ కార్యక్రమంపై సంతోషం వ్యక్తం చేస్తూ, " కృషి విజ్ఞాన కేంద్రం బనవాసి శాస్త్రవేత్తల సలహాలు మా పంటలలో ఎంతో మార్పు తీసుకొచ్చాయి" అని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో మొత్తం 60 మంది రైతులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డా. జి. శివనారాయణ, డా. కె. రాఘవేంద్ర చౌదరి, కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు, యువ నిపుణులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# బస్సు ప్రమాదంపై వచ్చిన వార్తల్లో తప్పుడు వివరాలు

## -ఎక్సైజ్ శాఖ స్పష్టీకరణ



**కర్నూలు క్రైమ్ ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ అక్టోబర్ 26)**
24 అక్టోబర్ ఉదయం జరిగిన కావేరి ట్రావెల్స్ బస్సు ప్రమాదం నేపథ్యంలో కొన్ని దినపత్రికలలో ప్రచురితమైన వార్తల్లో, ప్రమాదంలో మరణించిన రైడర్ శివశంకర్ మరియు అతనితో ఉన్న యెర్రిస్వామి అనధికార మద్యం విక్రయ కేంద్రం (బెల్ట్ షాపు)లో మద్యం సేవించారని పేర్కొనడం జరిగింది. ఈ నేపథ్యంలో ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ శ్రీమతి శ్రీదేవి ఆదేశాల మేరకు, డి.పి.ఇ.ఓ. సుధీర్ బాబు ఆధ్వర్యంలో ప్రత్యేక బృందాలు కర్నూలు పరిధిలోని అన్ని సూచిత ప్రాంతాల్లో దాడులు, తనిఖీలు నిర్వహించాయి. తనిఖీలలో లక్ష్మీపురం గ్రామంలో ఎటువంటి బెల్ట్ షాపు లేదని, ఆ ప్రదేశం ఎన్ హెచ్ - 44 నుండి సుమారు 3 కి.మీ దూరంలో ఉందని నిర్ధారించబడింది. అలాగే పెద్దటేకూరు, చిన్నటేకూరు, ఉలిందకొండ, పంచలింగాల, బస్తిపాడు గ్రామాలు మరియు ఎన్ హెచ్-44 వెంట ఉన్న దాబాలు, రెస్టారెంట్లలో కూడా ఎటువంటి అక్రమ మద్యం విక్రయాలు జరగడం లేదని వెల్లడైంది. సేకరించిన సీసీ టీవీ ఫుటేజీ ప్రకారం, శివశంకర్ మరియు యెర్రిస్వామి ఇద్దరూ 23 అక్టోబర్ సాయంత్రం పెద్దటేకూరు గ్రామంలోని లైసెన్స్ పొందిన "శ్రీ శ్రీ శ్రీ రేణుక ఎల్లమ్మ" మద్యం షాపు నుండి చట్టబద్ధంగా మూడు సీసాల మద్యం కొనుగోలు చేసినట్లు స్పష్టంగా రికార్డు అయింది. కాబట్టి "బెల్ట్ షాపులో మద్యం సేవించారు" అనే వార్తలు పూర్తిగా అసత్యం మరియు నిరాధారం అని ఎక్సైజ్ శాఖ స్పష్టంచేసింది. డి.పి.ఇ.ఓ. సుధీర్ బాబు మాట్లాడుతూ "అక్రమ మద్యం విక్రయాలు, నకిలీ మద్యం రవాణా, పొరుగు రాష్ట్రాల మద్యం అక్రమ రవాణాపై ప్రత్యేక డ్రైవ్స్ కొనసాగుతున్నాయి. ప్రజలు ఎక్కడైనా ఇలాంటి కార్యకలాపాలు గమనించినట్లయితే వెంటనే ఎక్సైజ్ శాఖకు సమాచారం అందించాలి." అని తెలిపారు.

# 12 మంది వలస కార్మికులు. కాపాడి స్వదేశానికి తీసుకురావడము లో కృషి చేసిన

## తెలంగాణ మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు





**సంగారెడ్డి జిల్లా స్టాపర్, అక్టోబర్ 27ప్రజా రిపబ్లిక్ న్యూస్**
బీఆర్ఎస్ పార్టీ, మాజీ మంత్రి హరీశ్ రావు చేసిన కృషి ఫలించింది. ఉపాధి నిమిత్తం జోర్డాన్ వెళ్లి వివిధ కారణాలతో అక్కడే చిక్కుకున్న 12 మంది వలస కార్మికులు ఎట్టకేలకు సొంతూళ్లకు చేరుకున్నారు.
తెల్లవారుజామున హైదరాబాద్ చేరుకున్న వలస కార్మికులు మాజీ మంత్రి హరీష్ రావుని తన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలియచేసారు. జోర్డాన్‌లో అనేక ఇబ్బందులు, కష్టాలు ఎదుర్కొన్న తమను ఆదుకొని, స్వదేశానికి తిరిగి వచ్చేలా చేసారని బీఆర్ఎస్ పార్టీకి, హరీశ్ రావుకు ధన్యవాదాలు తెలిపారు. తాము తిరిగి తెలంగాణకు వచ్చేందుకు సాయం చేయాలని ప్రభుత్వాన్ని కోరినప్పటికీ పట్టించుకోలేదని ఆవేదన వ్యక్తం చేసారు. కాంగ్రెస్, బీజేపీ ఎంపీలు, ఎమ్మెల్యేల దృష్టికి తమ సమస్యను తీసుకువెళ్లినప్పటికీ ఎవరూ స్పందించలేదని చెప్పుకొచ్చారు. తమను తిరిగి స్వస్థలాలకు తీసుకువచ్చిన బీఆర్ఎస్ పార్టీ రుణం ఎప్పటికీ తీర్చుకోలేమని ఆనందం వ్యక్తం చేసారు. ఈ సందర్భంగా హరీష్ రావు వారి కుటుంబ పరిస్థితులు, జోర్డాన్‌లో వారు ఎదుర్కొన్న ఇబ్బందులు గురించి అడిగి తెలుసుకున్నారు. కడుపు నిండా తిండి కూడా లేకుండా అనేక ఇబ్బందులు ఎదుర్కున్నామని జోర్డాన్‌లో అనుభవించిన బాధలు చెప్పుకుంటూ కంటనీరు పెట్టుకున్నారు. ఎలాంటి ఆందోళన చెందవద్దని ఈ సందర్భంగా హరీష్ రావు వారికి భరోసా ఇచ్చారు. తెలంగాణలో ఉండి ఉపాధి, ఉద్యోగ మార్గాలు ఆలోచించాలని సూచించారు. అనంతరం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన వాహనాల్లో జగిత్యాల, నిర్మల్, కామారెడ్డి, నిజామాబాద్, సిద్దిపేట జిల్లాల్లోని తమ తమ సొంతూళ్లకు వలస కార్మికులు పయనమయరు కేసీఆర్ గారి ఆదేశాలతో జోర్డాన్‌లో చిక్కుకున్న 12 మందిని స్వదేశానికి తిరిగి తీసుకువచ్చేందుకు కృషి చేసాం. బతుకుదెరువు కోసం, అప్పులు తీర్చడం కోసం జోర్డాన్, ఇజ్రాయిల్, గల్ఫ్ వంటి దేశాలకు వెళ్లి ఏజెంట్ల చేతుల్లో చిక్కుకొని ఎంతో మంది బతుకులు ఆగం అవుతున్నాయి. 12 మంది వలస కార్మికుల సమస్య తెలియగానే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల దృష్టికి తీసుకువెళ్లాం. స్పందించి వారికి సాయం అందించాలని కోరాం. మరోవైపు జోర్డాన్‌లోని ఇండియన్ ఎంబసీ ఆఫీస్‌కు వెళ్లి కార్మికులు అనేకసార్లు మొరపెట్టుకున్నారు. రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తులు చేసారు. అయినా స్పందన లేదు.
కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మొద్దునిద్ర పోతే బీఆర్ఎస్ పార్టీ 12 మందిని కాపాడి స్వదేశానికి తీసుకురావడం జరిగింది. ఇవ్వాళ రేవంత్ రెడ్డి గల్ఫ్ సంక్షేమ బోర్డు పెడ్తా అని వాళ్లకోసం ప్రత్యక పాలసీ తెస్తామని, నిధులు పెడతామని చెప్పారు. రెండు సంవత్సరాలు అయినా రేవంత్ రెడ్డి నుంచి స్పందన లేదు. ఏ ఒక్కటి కూడా ఇచ్చిన హామీలను నెరవేర్చలేదు. మన రాష్ట్రం నుంచి 8 మంది బీజేపీ ఎంపీలు గెలిచారు. ఇద్దరు కేంద్ర మంత్రులు ఉన్నారు. కిషన్ రెడ్డి, బండి సంజయ్.. విదేశాల్లో ఇబ్బందులు పడుతున్నటువంటి తెలంగాణ బిడ్డలను తీసుకురావడానికి ప్రత్యేకమైన ఒక విభాగాన్ని ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేస్తున్నాం. ప్రజలు మనకి అధికారం ఇచ్చింది ఆపదలో ఉన్న ప్రజలని ఆదుకోవడానికి, కష్టాల్లో ఉన్న ప్రజలని కాపాడుకోవడానికి. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు, గెలిచినా తరవాత అమలు చేయడం, ఇచ్చిన ప్రతి మాటను నిలపెట్టుకోవడం మీ బాధ్యత. కానీ మీరు మరిచిపోతే ప్రధాన ప్రతిపక్షంగా బీఆర్ఎస్ పార్టీ వీళ్లందరిని స్వదేశానికి తిరిగి తీసుకువచ్చింది. వలస కార్మికులకు బాసటగా నిలిచింది.

# మున్సిపల్ కార్మికుల సమస్యల పరిష్కారం కై సమ్మెకు సిద్ధం

## - నవంబర్ 3,న రాష్ట్ర వ్యాప్త సమ్మెకు సిద్ధం -ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ( ఏఐటీయూసీ)



**ఎమ్మిగనూరు, అక్టోబర్, 26,(రిపబ్లిక్ న్యూస్):**
మున్సిపల్ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం నవంబర్ 3 తేదీ నుండి రాష్ట్రవ్యాప్తంగా మున్సిపల్ కార్మికుల చేపట్టనున్న సమ్మెకు సిద్ధం అని ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ (ఏఐటియుసి) జిల్లా ఉపాధ్యక్షుడు ఎల్లప్ప, మున్సిపల్ కార్మికులు శివ, భీముడు, చిన్ని ఈరన్న, విక్రం తెలిపారు.
అనంతరం సిపిఐ కార్యాలయంలో మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ముఖ్య నాయకుల సమావేశాన్ని నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులతో పాటు ఏఐటీయూసీ తాలుక అధ్యక్షులు వీరేష్, పట్టణ అధ్యక్ష కార్యదర్శులు నరసింహారెడ్డి, విజయేంద్ర పాల్గొని మాట్లాడుతూ మున్సిపల్ కార్మికుల సమస్యలపై గత ప్రభుత్వంలో మున్సిపల్ కార్మికులు సమ్మె బాట పట్టారని, ఆ సందర్భంలో చంద్రబాబు, లోకేష్ మద్దతిస్తూ వైసిపి పాలన మున్సిపల్ కార్మికుల హక్కులను కాలు రాస్తుందని మన ప్రభుత్వం వచ్చిన తర్వాత మున్సిపల్ కార్మికుల న్యాయమైన సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇవ్వడం జరిగిందని వారు గుర్తు చేశారు. పురుపాలక సంఘంలో విధులు నిర్వర్తిస్తూ మరణించిన మరియు రిటైర్డ్ అయినటువంటి కార్మికుల స్థానంలో వారి కుటుంబ సభ్యులను విధిలోకి చేర్చుకోవాలని అనేక దఫాలుగా పోరాటం చేసిన కూటమి ప్రభుత్వం స్పందించకపోవడం దుర్మార్గమని వారు తెలిపారు. నిరంతరం ప్రజల ఆరోగ్యం కోసం పరితపించే మున్సిపల్ కార్మికుల జీవితాలతో కూటమి ప్రభుత్వం చలగాటం మారుతుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజలకు ఉచిత పథకాలు అందించడంలో ముందున్న రాష్ట్ర ప్రభుత్వం మున్సిపల్ కార్మికుల సమస్యలపై శ్రద్ధ చూపడం లేదని కార్మికుల దీర్ఘకాలిక సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించి మరణించిన కార్మికులకు ఎక్స్గ్రేషియా డబ్బులను ప్రభుత్వం తక్షణమే విడుదల చేయాలని, 12వ పిఆర్సి నీ ప్రకటించి మధ్యంతర భృతి 30% ప్రభుత్వం ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. పట్టణ విస్తీర్ణాన్ని బట్టి కార్మికుల నిష్పత్తినీ పెంచాలని, పర్మినెంట్ కార్మికులకు పెండింగ్ బకాయిలు సత్వరమే విడుదల చేయాలనీ, డైలీ వేస్ కార్మికులను కాంట్రాక్ట్ పరిధిలోకి తీసుకోవాలని, కాంట్రాక్ట్ కార్మికులను రెగ్యులర్ చేయాలని, గత సమ్మె కాలంలో కార్మికులకు ఇచ్చిన ఒప్పందాలను అమలు చేయాలని వారు కూటమి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తక్షణమే మున్సిపల్ శాఖ మంత్రి నారాయణ గారు ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర నాయకులతో చర్చించి కార్మికుల న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని లేనిపక్షంలో నవంబర్ మూడో తేదీ నుండి కార్మికులకు సమ్మె కు సైరన్ ఊదుతారని వారు హెచ్చరించారు. ఈ సమావేశంలో మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు ఉరుకుందు, శివ,మహేష్,యోహాన, రామకృష్ణ,శివ, నాభి షేర్,చిన్న రంగడు, రవి,ఆదం, తదితరులు పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ శాసన సభ్యులు మహారెడ్డి భూపాల్ రెడ్డి





**సంగారెడ్డి జిల్లా స్టాపర్, అక్టోబర్ 27ప్రజా రిపబ్లిక్ న్యూస్**
నారాయణఖేడ్ మండల బి ఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు తుర్కపల్లి తాజా మాజీ సర్పంచ్ కుమ్మరి పరమేష్ గారి పెద్దనాన్న ర్యాకల్ గ్రామానికి చెందిన కుమ్మరి లక్ష్మయ్య-అనసూయ గార్ల కుమారుడు కుమ్మరినర్సింలు-అనసూయ గార్ల కూతురు కీర్తన-కృష్ణ గార్ల వివాహము. ఆఫీజ్ పెట్ %౩% రోడ్ లోని సత్య భారతి కన్వెన్షన్ సెంటర్ లో జరిగినందున ఈ కార్యక్రమానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేసిన నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహారెడ్డి భూపాల్ రెడ్డి వారితోపాటు వారి కుటుంబ సభ్యులు తదితరులు ఉన్నారు.

ప్రజా రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No.:2023/87888



# రోడ్డు ఎప్పుడు పూర్తవుతుందో....?

### కలెక్టర్ ఈ రోడ్డుపై దృష్టి పెట్టి నిర్మాణం చేపటాలి

### బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి మంచాల లక్ష్మీనారాయణ






**ఎమ్మిగనూరు, అక్టోబర్, 26,(రిపబ్లిక్ న్యూస్):** ఆలూరు తాలూకా హొలగుందా మండలం కు సంబంధించినటువంటి రోడ్డు సమస్యపై బహుజన సమాజ్ పార్టీ రాష్ట్ర, జిల్లా, తాలుక నాయకులు హొలగుందా నుండి ఆధోనికి వెళ్లే రోడ్డు ఆ రోడ్డుపైన తిరిగే ప్రయాణికులకు నరకం చూపిస్తున్నది. ఏపీఎస్ఆర్టీసీ వారు బలవంతంగా బస్సులు తిప్పుతున్నారు. అందువల్ల చాలామంది విద్యార్థులకు ఇబ్బందికరంగా మారుతున్నది. అదేవిధంగా ఈ ప్రాంతంలో చాలావరకు ప్రభుత్వ ఉద్యోగాల స్థానాలు ఖాళీగా ఉంటాయి. ఎందుకంటే ఆ రోడ్డు సరైన మార్గం లేక గుంతల మయంగా మారడం వల్ల రవాణా సౌకర్యం సౌకర్యవంతంగా లేకపోవడం వల్లనే చాలామంది ఆ మండలానికి సంబంధించినటువంటి ఎటువంటి పోస్ట్ అయిన దానికి తీసుకోవాలంటే చాలా ఇబ్బందికరంగా ఉంటుంది అరే భావిస్తున్నారు. కాబట్టి గతంలో వైసిపి ప్రభుత్వం రెండుసార్లు భూమి పూజ చేసింది అయినా గాని పూర్తి కాలేదు. ఇప్పుడు కూటమి ప్రభుత్వం ఏర్పడి సంవత్సరన్నారుగా వస్తున్న ఆ ప్రాంతానికి సంబంధించిన వ్యక్తి ఇన్చార్జిగా ఉన్నప్పటికీ ఆ రోడ్డు సమస్యను పరిష్కరించలేకపోయాడు. అందుకే బహుజన సమాజ్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి మంచాల లక్ష్మీనారాయణ గారు మాట్లాడుతూ ఈ రోడ్డు సమస్యపై అధికారులు రాజకీయ నాయకులు స్పందించి పరిష్కారమయ్యేలా చేయాలని లేని పక్షంలో దీక్ష కైనా వెనకాడమని కలెక్టర్ గారు స్పందించి ఈ రోడ్డు సమస్యను పరిష్కరించాలని అధికారులకు తెలియజేశారు. కొద్దిరోజుల్లో కార్యచరణ చేసి దీక్షకు ప్రణాళికలు చేస్తున్నాము. అంతలోపు రోడ్డు విషయమై అధికారులు స్పందించి నూతన రోడ్డు నిర్మాణం కోసం పనులు చేపట్టాలని మాట్లాడారు. హొలగుంద ప్రజల కూడా మేము పెట్టే దీక్షకు సహకరించాలని తెలియజేస్తున్నాము. ఈ కార్యక్రమంలో కర్నూలు జిల్లా అధ్యక్షులు గుద్దిపి సామెలు, కర్నూలు జిల్లా ప్రధాన కార్యదర్శి రామలింగయ్య, మంత్రాలయం ఉపాధ్యక్షుడు సుధాకర్, చిన్న బొంపల్లి సునీల్, పెద్ద తుంబలం తిమ్మప్ప, సుంకేసుల నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# సిమ్స్ ఆసుపత్రి ప్రారంభోత్సవంలో ముఖ్య నేతలు








**అనంతపురం ప్రతినిధి, అక్టోబర్ 26, (రిపబ్లిక్ న్యూస్):** ఉమ్మడి అనంతపురం జిల్లాలో సాయినాథ్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ , రాప్తాడు శాసన సభ్యురాలు పరిటాల సునీతమ్మ ముఖ్య అతిథులుగా హాజరై సిమ్స్ డైరెక్టర్లతో కలిసి మంత్రి , సునీతమ్మ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిని గొప్ప ప్రారంభోత్సవం చేశారు. ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన అధునాతనమైన పరికరాలను పుట్టపర్తి శాసన సభ్యురాలు పల్లె సింధూర రెడ్డి, కదిరి శాసనసభ్యులు కందికుంట వెంకట ప్రసాద్, గుంతకల్ శాసనసభ్యులు గుమ్మనూరు జయరాం, అర్బన్ శాసనసభ్యులు దగ్గుబాటి ప్రసాద్, రాయదుర్గం శాసనసభ్యులు కాలువ శ్రీనివాసులు, కళ్యాణదుర్గం శాసనసభ్యులు అలివినేని సురేందర్ బాబు,మడకశిర శాసనసభ్యులు ఎంఎస్ రాజు, అనంతపురం పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ తదితరులు పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా ఆసుపత్రి యాజమాన్యానికి వారు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో భాగంగా సిమ్స్ బోర్డ్ ఆఫ్ డైరెక్టర్లు డాక్టర్ స్వరూప రెడ్డి, డాక్టర్ అశ్వర్ రెడ్డి, డాక్టర్ ఉషారాణి, డాక్టర్ సునీత, డాక్టర్ అరకల సంజన్ రెడ్డి, డాక్టర్ అభినవ్ రెడ్డి, డాక్టర్ ప్రీతి, వసంత్ లక్ష్మి, చెన్న కృష్ణారెడ్డి తదితరులు మాట్లాడుతూ ఉమ్మడి జిల్లాలో మంచి ఆసుపత్రిగా ప్రతి పేదవాడికి అందుబాటులో ఉంటూ నాణ్యమైన వైద్యం అందించడానికి ఎల్లవేళలా కృషి చేస్తామన్నారు. సిమ్స్ ఆస్పత్రిలో ఆరోగ్య సంరక్షణ కేంద్రంగా ప్రపంచ స్థాయి డయాగ్నస్టిక్ సేవలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు.కార్పొరేట్ వైద్యం సామాన్యులకు నాణ్యమైన వైద్యం అందించే దిశలో సిమ్స్ ను రూపొందించినట్లు ఆయన తెలియజేశారు. సిమ్స్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ 300 వందల పడకల ఆసుపత్రిగా ప్రజలకు అందుబాటులోకి వచ్చిందన్నారు. 100 పడకల ఐసియు సామర్థ్యంతో 20 పడకల నియోనాటల్, పీడియాటిక్, ఇంటెన్సివ్ కేర్ యూనిట్ అందుబాటులో ఉందని తెలియజేశారు. కార్పొరేట్ హంగులతో రాయలసీమలో అతిపెద్ద సిమ్స్ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి అని తెలిపారు. సూపర్ స్పెషాలిటీ సేవలు ప్రపంచ స్థాయి సేవలు సీమెన్స్ 1.5 టిఎంఆర్, 128 ఫైస్ సిటీ అధునాతన క్యాట్ ల్యాబ్ సౌకర్యాలు అందుబాటులో ఉంటూ డబ్ల్యూ హెచ్ ఏ నిబంధన ప్రకారం క్షేత్రస్థాయిలో నాణ్యమైన వైద్య సేవలు అందించేందుకు యాజమాన్యం, వైద్యుల పర్యవేక్షణ రాయలసీమలో ఎక్కడ లేని విధంగా రోగికి సర్వీసు అత్యవసర వేగవంతమైన వైద్య సేవలను అందించనున్నట్లు తెలియజేశారు. ఆర్థోపెడిక్ , న్యూరాలజీ, గైనకాలజీ, క్రిటికల్ కేర్, గైనకాలజీ, యూరాలజీ, ఫిజియోథెరపీ, గ్యాస్ట్రో ఎంటాలజీ, సేవలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు.

#### అత్యాధునిక ఆసుపత్రులు రావడం సంతోషం

ప్రైవేటు ఆసుపత్రుల వారు కేవలం వ్యాపార దృక్పథంతో మాత్రమే కాకుండా సేవాభావం కూడా ఉండాలని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత కోరారు. అనంతపురం రూరల్ మండల పరిధిలోని సిండికేట్ నగర్ లో నూతనంగా నిర్మించిన సిమ్స్ ఆసుపత్రి ప్రారంభోత్సవంలో ఆమె పాల్గొన్నారు. సహచర ఎమ్మెల్యేలు ఇతర ప్రముఖులతో కలిసి ఆసుపత్రిని ప్రారంభించారు.





ఆసుపత్రిలో ఉన్న వివిధ ల్యాబ్ లు, ఆపరేషన్ థియేటర్లను ఆమె పరిశీలించారు. ఆసుపత్రి యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలిపారు. అనంతపురం జిల్లా వంటి ప్రాంతంలో అత్యాధునిక వైద్యంతో కూడిన ఆసుపత్రులు రావడం సంతోషంగా ఉందన్నారు. గతంలో ఎలాంటి పెద్ద జబ్బులు వచ్చినా బెంగళూరు, హైదరాబాద్ వెళ్లే వారని.. అలాంటి అవసరాన్ని తగ్గించే విధంగా ఆసుపత్రులు రావాల్సిన అవసరం ఉందన్నారు. అయితే అన్ని వర్గాలకు వైద్యం అందించే విధంగా ఆసుపత్రులు ఉండాలన్నారు. కొన్ని సార్లు మానవత్వంతో కూడా వ్యవహరించాల్సి ఉంటుందన్నారు. సిమ్స్ ఆసుపత్రి వారు కూడా అలానే ఉంటారని ఆమె ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వైద్యులు, సిబ్బంది, వైసీపీ నేతలు, టిడిపి నేతలు, వామపక్ష పార్టీ నేతలు తదితరులు పాల్గొన్నారు.



## మహానందిలో మెడికల్ క్యాంప్

**మహానంది, అక్టోబర్ 26, (రిపబ్లిక్ న్యూస్):** మహానంది దేవస్థానంలో కార్తీకమాసం పురస్కరించుకుని మెడికల్ క్యాంపు ఏర్పాటు చేసినట్లు ఆలయ ఈఓ నల్లకాలువ శ్రీనివాసరెడ్డి తెలిపారు. ఈ మేరకు తిమ్మాపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య సిబ్బంది స్థానిక సుపథం మండపంలో ఆదివారం మెడికల్ క్యాంపు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఈఓ శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ మహానందీశ్వర స్వామి దర్శనానికి వచ్చే భక్తుల సౌకర్యార్థం ప్రతి ఆది, సోమవారాల్లో ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు చెప్పారు.

## మహానందిలో నేడు జల హారతి

### - భక్తులందరూ దర్శించుకోవాలని కోరిన అధికారులు

**మహానంది, అక్టోబర్ 26,( రిపబ్లిక్ న్యూస్)**కార్తీక మాసం, మొదటి సోమవారం సందర్భంగా రేపు సాయంత్రం 6.30 గంటలకు మహానంది క్షేత్రంలోని కోనేరులో నదీ జలహారతి కార్యక్రమం వైభవంగా నిర్వహించనున్నట్లు వేదపండితులు రవిశంకర అవధాని తెలిపారు. ఆయన మాట్లాడుతూ ఈఓ నల్లకాలువ శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో కార్యక్రమం వైభవంగా చేపట్టనున్నట్లు చెప్పారు. అందులో భాగంగా గంగాదేవికి షోడశోపచార పూజ చేసి సారె సమర్పించిన అనంతరం ప్రత్యేక హారతుల కార్యక్రమం వైభవోపేతంగా చేస్తామన్నారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని హారతి దర్శనం చేసుకోగలరని విజ్ఞప్తి చేశారు.



# ప్రాణాలను రక్షించిన యువకులకు మంత్రి సన్మానం

### "మీ సేవా తపన సమాజానికి ఆదర్శం"

### "మీ వంటి యువతే దేశం భవిష్యత్తు" -మంత్రి సత్యకుమార్ యాదవ్



**శ్రీ సత్యసాయి ధర్మవరం, అక్టోబర్ 26,(రిపబ్లిక్ న్యూస్):** కర్నూలు జిల్లాలో రెండు రోజుల క్రితం చోటు చేసుకున్న ఘోర బస్ ప్రమాదంలో తక్షణ స్పందనతో పది మందికి పైగా ప్రయాణికులను ప్రాణాపాయ స్థితి నుంచి కాపాడిన ధర్మవరం యువకులు హరీష్ కుమార్, జ్ఞానేంద్ర, వంశీ ల వీరోచిత చర్యను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ అభినందించారు. ఆదివారం మంత్రి సత్యకుమార్ యాదవ్ పట్టణంలోని ఈ యువకుల నివాసాలకు వెళ్లి వారిని కలుసుకుని వారి ధైర్యసాహసాన్ని ప్రశంసిస్తూ సన్మానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల ప్రాణాలు ప్రమాదంలో ఉన్న వేళ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా బస్సులో చిక్కుకున్న ప్రయాణికులను బయటకు లాగి రక్షించిన ఈ యువకుల చర్య మానవత్వానికి, ధైర్యానికి ప్రతీకగా నిలిచిందని మంత్రి పేర్కొన్నారు. మన సమాజంలో ఇలాంటి ధైర్యవంతులైన యువకులు ఉండటం గర్వకారణమన్నారు. ప్రాణాలు ప్రమాదంలో ఉన్నప్పటికీ, వారు చూపిన సేవా మనోభావం ప్రతి యువతకు ఆదర్శమన్నారు. మానవత్వం ముందు భయాన్ని జయించడం, సేవా తపనతో ముందుకు రావడం అనేది నిజమైన వీరోచిత చర్య అని అన్నారు. ప్రజల కోసం నిర్భయంగా ముందుకు వచ్చి ప్రాణాలను కాపాడిన ధర్మవరం యువకులు హరీష్ కుమార్, జ్ఞానేంద్ర, వంశీ లు మీరు సమాజానికి ప్రేరణ. మీలాంటి యువతే దేశం భవిష్యత్తు, మీ సేవా తపనకు మంత్రి హృదయపూర్వక అభినందనలు తెలిపారు.

## అఖిల భారతీయ వడ్డెర భాష సాహిత్య సమ్మేళనం



**గుత్తి అక్టోబర్ 26 (రిపబ్లిక్ న్యూస్ )** పూణే లో అఖిల భారతీయ వడ్డెర భోలీ భాష సాహిత్య సమ్మేళనం నకు, వారి ఆహ్వానం మేరకు ఓసీసీఐ స్టేట్ ప్రెసిడెంట్, దేరంగుల లక్ష్మీదేవమ్మ , ఓసీసీఐ ఏపీ స్టేట్ ఆర్గనైజయింగ్ సెక్రటరీ బత్తల మారుతి ప్రసాద్ పాల్గొనడం జరిగింది, ఇందులో ఇతర రాష్ట్రము ల నుండి మా వడ్డెర నాయకులు, నాయకురాళ్లు పాల్గొని, శతబ్దాలుగా మా వడ్డెరలు ఆర్థికంగా, సామాజిక, రాజకీయ అంశాలు ఏ రాష్ట్రము లొ ఏ ప్రభుత్వం వచ్చిన అత్యధిక జనాభా, ఓటర్లు ఉన్న పట్టించు్చు కోవడం లేదని, ఇకనైనా, మా వడ్డెరలకు న్యాయం చేయాలనీ రాష్ట్రాలను, కేంద్రాన్ని, కోరినారు ఈ సభ అధ్యక్షులు గా వ్యవహరించిన, ఓసీసీఐ నేషనల్ చీఫ్ అడ్వైసర్ . గుంజి నరసింహారావు మాట్లాడుతూ, ప్రాంతాలను బట్టి, రాష్ట్రాలను బట్టి, వివిధ ప్రాంతాలలో వడ్డెరలను, వాడార్, వడ్డీ, వడ్డీలు, బోయర్, భోవి, ఒర్సు, ఓడ్, ఒడియ రాజులు, ఒంద్రా, గజపతి రాజులు, ఇంకా దేశ వ్యాప్తంగా 56 పేర్లతో మన ఒడ్డెరలు పిలువబడుతున్నారు, మనమంతా ఒక్కటే, మహారాష్ట్ర ల తెలుగు 90శాతం తెలుగు, 10 శాతం మరాఠి మిక్స్ చేసి భోలి బాష గా మార్చుకున్నారు అని తెలిపారు

## వన్యప్రాణులను వేటాడితే జైలు శిక్ష తప్పదు




**మహానంది, అక్టోబర్ 26, (రిపబ్లిక్ న్యూస్):** మహానందిలో ఫారెస్ట్ శాఖ అధికారులు అనుమానితుల ఇళ్లలో ఆదివారం తనిఖీలు చేపట్టారు. డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ హైమావతి, మొబైల్ పార్టీ ఎఫ్ఎస్ఓ నాగేంద్రయ్య, ఎఫ్ బీ ఓ ప్రతాప్ స్థానిక ఈశ్వర్ నగర్, పార్వతీ పురం కాలనీల్లో సోదాలు నిర్వహించారు. వన్యప్రాణులను వేటాడి , ఉచ్చులు వేసి వధించి వాటి మాంసాన్ని విక్రయిస్తున్నారని ఆరోపణలు రావడంతో ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు పలువురి అనుమానితుల ఇళ్లలో సోదాలు చేపట్టినట్లు డిఆర్ఓ హైమావతి పేర్కొన్నారు. వేటాడి లేదా ఉచ్చులు వేసి చంపి వాటి మాంసాన్ని విక్రయిస్తే చట్టపరంగా చర్యలు తప్పవని, నాన్ బెయిలబుల్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరికలు జారీ చేశారు.

## వివాహ కార్యక్రమాలలోపాల్గొన్న కల్లేరు మండలం తాజా మాజీ జెడ్పిటిసి నరసింహారెడ్డి





**సంగారెడ్డి జిల్లా స్టాపర్, అక్టోబర్ 27ప్రజా రిపబ్లిక్ న్యూస్** సంగారెడ్డి జిల్లా వట్టిపల్లి మండలం కాదురా బాద్ గ్రామానికి చెందిన రాంపురం గాయత్రి గోపాల్ రెడ్డి గారి కుమార్తె పెండ్లి హైదరాబాద్ శంషాబాద్ అదితి ఫంక్షన్ హాల్లో జరిగినందున నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ జెడ్పిటిసి మరియు కామారెడ్డి జిల్లా మరియు మండలం చెందిన వైద్య కల్పన వెంకట్రావు కుమారుని పెండ్లి పటాన్చెరు జేపీ ఫంక్షన్ హాల్ లో జరిగినందున నూతన వధూవరులను ఆశీర్వదించిన తాజా మాజీ జెడ్పిటిసి ఈ కార్యక్రమంలో అడ్వకేట్ గోవర్ధన్ , గంగారెడ్డి ఫ్యాక్ట్స్ చైర్మన్, శ్రీనివాస్ రెడ్డి టీచర్కాశీనాథ్ నాయక్ మధులతఎంపీడీవో,జై శ్రీ రెడ్డి మీనాక్షి ఉమా శోభభాస్క రూఫ్యాక్ససిఓ కల్వేర్ శ్రీకాంత్ రెడ్డి %ఝుఇ% కడపల్ సి ఓ తదితరులు ఉన్నారు

## నూతన వస్త్రధారణ ఆహ్వాన వేడుకల్లో పాల్గొన్న నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి



**సంగారెడ్డి జిల్లా స్టాపర్, అక్టోబర్ 27ప్రజా రిపబ్లిక్ న్యూస్** నారాయణఖేడ్ నియోజకవర్గంనారాయణఖేడ్ మున్సిపల్ పట్టణ ఆప్తులు సీనియర్ కాంగ్రెస్ నాయకులు తాజా మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ దారం శంకర్ సెట్ సోదరుడు దారం రఘు సెట్ కుమార్తెల యొక్క నూతన వస్త్రధారణ ఆహ్వాన వేడుకలు సాయి బాబా ఫంక్షన్ హాల్ నందు పాల్గొని చిన్నారులను ఆశీర్వదించిన నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి, నరసింహ రెడ్డి %CDC% మాజీ చైర్మన్, సంగమేశ్వర సెట్, సంగన్న న్యాయవాది,అశోక్ రెడ్డి %pacs% ఛైర్మెన్,రాజు సెట్,శ్రీకాంత్ రెడ్డి, జ్ఞానేశ్వర్ పాటిల్,సద్దాం మాజీ కౌన్సిలర్,బి రాజు,జైపాల్ రెడ్డి, తదితర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

ప్రజా రిపబ్లిక్ ప్రతి అక్షరం ప్రజల కోసం RNI No:/2023/87888



# టీడీపీ మాజీ కౌన్సిలర్ కుమారుడు మృతి

## -సంతాపం తెలిపిన ఎమ్మెల్యే డాక్టర్ బీవీ, టీడీపీ నాయకులు



**ఎమ్మిగనూరు, అక్టోబర్, 26,(రిపబ్లిక్ న్యూస్):** పట్టణంలోని 17వ వార్డు టీడీపీ మాజీ కౌన్సిలర్ బోయ లక్ష్మి, జయన్నల కుమారుడు బోయ రామాంజినేయులు అనారోగ్యంతో ఆదివారం మృతి చెందారు. కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ కర్నూలులోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందాడు. రామాంజినేయులు టీడీపీ కార్యకర్తగా చురుగ్గా పని చేసేవాడు . చిన్న వయసులో ఉన్న కుమారుడుని కోల్పోయిన జయన్న కుటుంబం శోకసముద్రంలో మునిగిపోయారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి చరవాణిలో జయన్న కుటుంబ సభ్యులను పరామర్శించారు. పట్టణ టీడీపీ నాయకులు భాస్కర్ల చంద్రశేఖర్, మాచాని మహేష్, దామా నరసింహులు, రాందాస్ గౌడ్, మిఠాయి నరసింహులు, దాదా సాహెబ్, మాచాని శివశంకర్, వహిద్, కల్లీముల్లా, కామర్తి మహేష్, బందే నవాజ్, ఇషాక్, అమానుల్లా, తురేగల్ నజీర్, కటారి రాజేంద్ర, చిన్న రంగన్న, నర్సప్ప తదితరులు రామాంజనేయులు భౌతికకాయాన్ని సందర్శించి నివాళులు అర్పించారు.

# వీరులపాడు మండలంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ బలోపేతంపై దృష్టి

## -డా. మొండితోక జగన్మోహనరావు సూచనలు





**ఎన్టీఆర్ జిల్లా, వీరులపాడు అక్టోబర్26 (రిపబ్లిక్ న్యూస్)** వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ వీరులపాడు మండల విస్తృత స్థాయి సమావేశంలో మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్మోహనరావు పాల్గొన్నారు. ఈ సమావేశం వీరులపాడు మండలంలోని పెద్దాపురం గ్రామంలో పార్టీ నాయకుడు కోటేరు ముత్తారెడ్డి నివాసంలో నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ జగన్మోహనరావు మాట్లాడుతూ, పార్టీ బలోపేతం దిశగా ప్రతి కార్యకర్త చురుకుగా కృషి చేయాలని, గ్రామ మరియు క్లస్టర్ స్థాయిలో పార్టీ కమిటీల నిర్మాణం, పరిశీలకుల నియామక ప్రక్రియను త్వరగా పూర్తి చేయాలని సూచించారు. అలాగే పార్టీ అధినేత ముఖ్యమంత్రి వై.యస్. జగన్మోహనరెడ్డి ఆదేశాల మేరకు, మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా జరుగుతున్న "కోటి సంతకాల సేకరణ ఉద్యమం" ను ప్రజల్లో విస్తృతంగా చేర్చాలని పిలుపునిచ్చారు. డాక్టర్ జగన్మోహనరావు మాట్లాడుతూ, ప్రజల సమస్యలు, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు, పార్టీ సిద్ధాంతాలు ప్రజలకు చేరేలా ప్రతి నాయకుడు బాధ్యతతో వ్యవహరించాలనిసూచించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకులు అవుతూ శ్రీనివాసరెడ్డి, మండల కన్వీనర్ ఆవుల రమేష్ బాబు, సీనియర్ నాయకులు కోటేరు ముత్తారెడ్డి, అలాగే అనేక మంది పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# 59వ కార్తీక మాస వనభోజన మహోత్సవం ఘనంగా నిర్వహణ





**ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట అక్టోబర్26 (రిపబ్లిక్ న్యూస్):** తెలంగాణ రాష్ట్రం శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని పటాన్ చెరువు BHEL జూనియర్ కాలేజ్ ఆవరణలో శ్రీకృష్ణదేవరాయ కాపు సేవాసమితి ఆధ్వర్యంలో 59వ కార్తీక మాస వనభోజన మహోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం లో ఎన్టీఆర్ జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు సామినేని ఉదయభాను ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. కార్యక్రమంలో జనసేన పార్టీ యువ నాయకులు సామినేని వెంకటకృష్ణ ప్రసాద్, హైదరాబాద్ కమిషనర్ రంగనాథన్ ఐపీఎస్, విజయవాడ సెంట్రల్ ఎమ్మెల్యే బోండా ఉమా, ఏపీ MSME ప్రతినిధి తమ్మిరెడ్డి శివశంకర్ తదితర ప్రముఖులు పాల్గొని, వనభోజన వేడుకను మరింత జవజవలాడేలా చేశారు. సభలో పాల్గొన్న ప్రతి ఒక్కరు కార్తీక మాస భక్తి పరవశంతో, ఆధ్యాత్మికతతో, స్నేహభావంతో కార్యక్రమాన్ని విజయవంతంగా ముగించారు.

# ఎన్టీఆర్ జిల్లాలో పార్టీ నాయకు లను ఘనంగా సన్మానించిన మొండితోక జగన్మోహనరావు



**ఎన్టీఆర్ జిల్లా నందిగామ అక్టోబర్26 (రిపబ్లిక్ న్యూస్)**
నందిగామ జిల్లా పార్టీ అనుబంధ విభాగాల్లో పదవులు పొందిన పలువురు నాయకుల ను మాజీ శాసన సభ్యులు డాక్టర్ మొండితోక జగన్మోహన రావు ఘనంగా సన్మానించారు.
ఈ కార్యక్రమంలో మహిళా విభాగం ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన కొండా పద్మరెడ్డి, ఐటీ విభాగం ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన రాఘవరపు వినాయకరావు తదితరులు పాల్గొన్నారు. డాక్టర్ జగన్మోహన రావు వారిని అభినందించి, పార్టీ బలోపేతానికి కృషి చేయాలని సూచించారు. పార్టీ పటిష్టత కోసం చేపట్టవలసిన కార్యక్రమా లపై నాయకులతో చర్చించారు. ఈ సందర్భంగా నాయకులు కూడా తమ విభాగాల ద్వారా పార్టీ అభివృద్ధికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు.

# అధికారులు, ప్రజలు అప్రమత్తం గా ఉండాలి

## -మొంథా తుఫాన్‌పై ప్రభుత్వ విప్ తంగిరాల సౌమ్య




**ఎన్టీఆర్ జిల్లా నందిగామ అక్టోబర్26 (రిపబ్లిక్ న్యూస్)**
మొంథా తుఫాన్ ప్రభావం నేపథ్యంలో అన్ని శాఖల అధికారులు, ప్రజలు అత్యంత అప్రమత్తంగా ఉండాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య సూచించారు. ఆదివారం విడుదల చేసిన ప్రకటనలో ఆమె మాట్లాడుతూ, తుపాన్ తీవ్రత ఎక్కువగా ఉండే అవకాశం ఉన్నందున నియోజకవర్గంలోని ప్రతి శాఖ తమ పరిధిలో తగిన జాగ్రత్త చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. సౌమ్య తెలిపారు "తుపాన్ సమయంలో గంటకు 100 కి.మీ. వేగంతో ఈదురుగాలులు వీచే అవకాశం ఉంది. ప్రజలు అప్రమత్తంగా ఉండాలి. ప్రభుత్వం ఏ పరిస్థితినైనా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉంది. అవసరమైతే పునరావాస కేంద్రాలు సిద్ధంగా ఉన్నాయి. ప్రజలను ముందుగానే అక్కడకు సురక్షితంగా తరలించాలని అధికారులు చూడాలి," అని ఆమె పేర్కొన్నారు. అదేవిధంగా, మత్స్యకారులు ఈ సమయం లో చేపల వేటకు వెళ్లకుండా ఉండాలని, పశువులను సురక్షిత ప్రదేశాలకు తరలించా లని విజ్ఞప్తి చేశారు. తుపాన్ ప్రభావిత ప్రాంతాల్లో విద్యుత్, నీటి, ఆహార సరఫరా వంటి అత్యవసర సేవల్లో అంతరాయం రాకుండా అధికార యంత్రాంగం నిరంతర పర్యవేక్షణ కొనసాగించాలని కూడా సౌమ్య సూచించారు.

# కరాటే గ్రాండ్ బెల్ట్ గ్రేడింగ్ ఎగ్జామ్ - జగ్గయ్యపేటలో ఘనంగా





**ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట అక్టోబర్26 (రిపబ్లిక్ న్యూస్)**
జగ్గయ్యపేట హైవే సమీపంలోని పీవీఆర్ గార్డెన్స్‌లో తపోవన్ స్కూల్ ఆధ్వర్యంలో నిర్వహించిన "కరాటే గ్రాండ్ బెల్ట్ గ్రేడింగ్ ఎగ్జామ్" కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జగ్గయ్యపేట శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య), ప్రముఖ సినీ నటుడు హీరో సుమన్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) మాట్లాడుతూ "ప్రస్తుత తరం పిల్లలు క్రీడలలో, ముఖ్యంగా కరాటే వంటి ఆత్మరక్షణ కళల్లో ముందుకు రావడం ఎంతో ఆనందదాయకం. విద్యతో పాటు క్రీడలు విద్యార్థుల్లో క్రమశిక్షణ, ధైర్యం, ఆత్మవిశ్వా సాన్ని పెంపొందిస్తాయి. తపోవన్ స్కూల్ నిర్వహిస్తున్న ఈ తరహా శిక్షణా కార్యక్రమాలు భవిష్యత్తు తరాన్ని శారీరకంగా, మానసికంగా బలపరుస్తాయి" అని అన్నారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపాల్, కరాటే మాస్టర్స్, తల్లిదండ్రులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# 27వ తేదీన ఎన్టీఆర్ జిల్లాలో పీజీఆర్ఎస్ రద్దు

**ఎన్టీఆర్ జిల్లా విజయవాడ, అక్టోబర్ 26: (రిపబ్లిక్ న్యూస్),**
మొంథా తుపాను నేపథ్యాన్ని దృష్టిలో ఉంచుకుని వాతావరణ శాఖ హెచ్చరికల ప్రకారం, జిల్లాలో ఈ నెల 27వ తేదీన నిర్వహించవలసిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ (పీజీఆర్ఎస్) కార్యక్రమం రద్దు చేయబడిందని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 27వ తేదీ నుండి 29వ తేదీ వరకు జిల్లాలో భారీ వర్షాలు, ఈదురుగాలులు వీచే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించి నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ పరిస్థితుల్లో జిల్లా, డివిజన్, మండల స్థాయి అధికారులు ప్రజలకు క్షేత్రస్థాయిలో అందు బాటులో ఉండాల్సిన అవసరం ఉన్నందున పీజీఆర్ఎస్ కార్యక్రమాన్ని తాత్కాలికంగా రద్దు చేసినట్లు కలెక్టర్ వివరించారు. ప్రజలు ఈ విషయాన్ని గమనించి సహకరించాలని జిల్లా కలెక్టర్ డా.లక్ష్మీశ విజ్ఞప్తి చేశారు.

# శ్రీ వైఖానస ఆగమ శాస్త్ర విధానంలో పవిత్రోత్సవాలు



**ఎన్టీఆర్ జిల్లా నందిగామ అక్టోబర్26 (రిపబ్లిక్ న్యూస్)**
శ్రీ సీతారామాంజనేయ స్వామి వారి దేవస్థానంలో 2025 నవంబర్ 14 నుండి 17 వరకు పవిత్రోత్సవాలు వైభవంగా నిర్వహించబడనున్నాయి. ఈ ఉత్సవాల సందర్భంగా పాంప్లెట్ ఆవిష్కరణ కార్యక్రమంఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో ఎన్. నరసింహ మూర్తి, ఆలయ అర్చకులు దీవి వెంకటరత్నామార్యులు పాల్గొని,"స్వామివారి పవిత్రోత్సవాలు ఘనంగా, ఆచార వ్యవహారా లతో, వైభవంగా జరుగనున్నాయి. భక్తులు అందరూ పాల్గొని ఈ దివ్యోత్సవాలకు సహాయ సహకారాలు అందించవలసిం దిగా కోరుతున్నాం" అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏచూరి రామకృష్ణ, తొర్లికొండ సీతారామయ్య, ఊటుకూరు వెంకట సత్యనారాయణ గుప్తా, మహంకాళి వెంకన్న, పారేపల్లి చిన్నారి, వెంకటేశ్వరరావు, రమణ, బుల్లబ్బాయి తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి



**మల్లాపూర్ అక్టోబర్ 26 (రిపబ్లిక్ న్యూస్)**
మల్లాపూర్ మండలంలోని ముత్యంపేట గ్రామ శివారులోని నిజాం షుగర్ చక్కెర ఫ్యాక్టరీ వద్ద నిన్న సాయంత్రం ఐచర్ వ్యాన్ ద్విచక్ర వాహనాన్ని ఢీ కొట్టడంతో ద్విచక్ర వాహనం నడుపుతున్న సాతరాం గ్రామానికి చెందిన ఎర్ర బావయ్య అనే వ్యక్తి క్రిందపడి తలకు తీవ్ర గాయాలయి అక్కడికక్కడే మరణించాడు.

# పలు సేవలకు హానరరీ గౌరవ డాక్టరేట్ ప్రధానం

## అవార్డు అందుకున్న గడ్డం శ్రీనివాసులు -అధ్యక్షులు పిల్లా చంద్రంకు జిల్లా ప్రజలకు రుణపడి ఉంటా

**అనంతపురం ప్రతినిధి, అక్టోబర్ 26, (రిపబ్లిక్ న్యూస్):**
ఆసియా అంతర్జాతీయ ఆధ్వర్యంలో కల్చర్ రీసెర్చ్ యూనివర్సిటీ వారిచే శనివారం గడ్డం శ్రీనివాసులకు హొసూరులో హానరారీ గౌరవ డాక్టరేట్ ప్రధానం చేశారు. పలు సామాజిక సేవలు, సేవా కార్యక్రమాలు, కల్చరల్ కార్యక్రమాలకు గాను ఈ గౌరవం దక్కింది. శ్రీ సత్య సాయి జిల్లా ధర్మవరం రూరల్ మండల పరిధిలోని సీతారాం పల్లి గ్రామానికి చెందిన గడ్డం శ్రీనివాసులకు హానరరీ గౌరవ డాక్టరేట్ పురస్కారం లభించింది. ఆసియా అంతర్జాతీయ సాంస్కృతిక పరిశోధన విశ్వవిద్యాలయం అంతర్జాతీయ అక్రిడేషన్ సంస్థ ఐఏఓ (యు.ఎస్.ఎ) భారత ప్రభుత్వం నీతి అయోగ్ కింద యు.జి.ఎఫ్.టి రాగ్ద్ యూనిట్ 84, 22/2023 ఐ ఎస్ ఓ 9001:2025 అకాడమీ వారు గౌరవ డాక్టరేట్ ను తమిళనాడు రాష్ట్రం హొసూర్ జిల్లా కేంద్రంలో శనివారం ఆల్ ఇండియా పాఠశాలల పేరెంట్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ పిల్లా చంద్రం ఆధ్వర్యంలో గౌరవ డాక్టరేట్ ను ప్రధానం చేశారు.
అనేక సామాజిక సేవలు, సేవా కార్యక్రమాలు, కల్చరల్ కార్యక్రమాలు పలు అత్యుత్తమ సేవల కృషికి గాను అంతర్జాతీయ విశ్వవిద్యాలయం వారు గుర్తించి గౌరవ డాక్టరేట్ పట్టా, మెడల్స్, మొమెంటును ప్రధానం చేశారు. వివిధ రంగాలలో విశిష్ట సేవలకు గాను పలువురకు ఈ గౌరవ డాక్టరేట్ లను ప్రధానం చేయగా... సామాజిక సేవలు, సేవా కార్యక్రమాలు, కల్చరల్ కార్యక్రమాలకు గాను గడ్డం శ్రీనివాసులను ఎంపిక చేశారు. గౌరవ డాక్టరేట్ అందుకున్న సందర్భంగా గడ్డం శ్రీనివాసులు మాట్లాడుతూ... సామాజిక సేవా రంగంలో అంకితభావం మరియు ప్రజా సంక్షేమ కార్యక్రమాల పట్ల చూపిన విశేష కృషికి గాను నేను చేస్తున్న సేవ కార్యక్రమాలను గమనించి, నా సేవలకు గుర్తింపుగా "గౌరవ డాక్టరేట్ పురస్కారం" మరియు "ఉత్తమ సాధన పురస్కారం " ఇవ్వడం గర్వంగా ఉందని, అదే నా అదృష్టం అని అలాగే ఇది నాకు మరింత బాధ్యతను పెంచిందని ఆయన తెలిపారు. నాకు లభించిన గౌరవానికి దోహదపడిన ఆల్ ఇండియా పాఠశాలల పేరెంట్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు పిల్లా చంద్రంకు జిల్లా ప్రజలకు రుణపడి ఉంటానని, ఇది రాబోయే కాలం నాటికి ఉమ్మడి అనంతపురం జిల్లా ప్రజలకు మరింత సేవ చేయడానికి ఉపయోగపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ చాన్సులర్లు, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.




ఆసియా అంతర్జాతీయసాంస్కృతిక పరిశోధన విశ్వవిద్యాలయం అంతర్జాతీయ అక్రిడేషన్ సంస్థ ఐఏఓ (యు.ఎస్.ఎ) వారు హానరరీ గౌరవ డాక్టరేట్ ను గడ్డం శ్రీనివాసులకు అందజేత (ఫైల్ ఫోటో)



ఆల్ ఇండియా పాఠశాలల పేరెంట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గౌరవ డాక్టరేట్ ను అందుకున్న గడ్డం శ్రీనివాసులు

# కర్నూలు టౌన్ లో పెళ్లిళ్లకు హాజరైన పాణ్యం మాజీ ఎమ్మెల్యే



**ఓర్వకల్లు ప్రతినిధి, అక్టోబర్ 26, (రిపబ్లిక్ న్యూస్)**
ఆదివారం, కర్నూలు నగరంలో జరిగిన పలు వివాహ మహోత్సవ కార్యక్రమాలకు ముఖ్యఅతిథులుగా వైఎస్ఆర్సీపీ నంద్యాల జిల్లా అధ్యక్షులు,పాణ్యం మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి హాజరై,నూతన వధూవరులను ఆశీర్వదించి, శుభాకాంక్షలు తెలియజేశారు

## కుప్పంఅవుట్సోర్సింగ్ లెక్చలర్లకు జీతాలు పెంచాలి



**కుప్పం రిపబ్లిక్,న్యూస్ అక్టోబర్ 26**
డిగ్రీకళాశాల ఉమ్మడి చిత్తూరు జిల్లా కార్యదర్శి యన్. విద్యాసాగర్, గవర్నమెంట్ డిగ్రీ కళాశాల, కుప్పం వైస్ ప్రెసిడెంట్ రియాజ్ గోవేర్నమేంట్ డిగ్రీ కళాశాల, పలమనేరు శనివారం జరిగిన ఏపిఎన్ జీవో భవన్ చిత్తూరు మీటింగ్ కి హాజరు అవ్వడం జరిగింది ప్రెసిడెంట్ ఏ .విద్యాసాగర్ కి ,చిత్తూరు జిల్లా డిగ్రీ కళాశాల సెక్రటరీ అవుట్ సౌర్సింగ్ వాళ్ళు కష్టపడి పనిచేస్తున్నారు, వాళ్లకు జీతాలు పెంచమని కోరారు , గెస్ట్ లెక్చరర్ జీతాలు పెంచమని కోరారు

## కుప్పం సిరి కలాక్షేత్రంలో "రాయలసీమ ప్రేమకథ" సినిమా ఆడిషన్స్





**కుప్పం, రిపబ్లిక్ న్యూస్ అక్టోబర్ 26:**
రాయలసీమ నేపథ్యంలో తెరకెక్కనున్న కొత్త సినిమా "రాయలసీమ ప్రేమకథ" ఆడిషన్స్ కుప్పం పట్టణంలోని సిరి కలాక్షేత్రం వేదికగా ఆదివారం నిర్వహించారు. ఈ చిత్ర దర్శకుడు గోపీ వర్మ, నిర్మాత రాజశేఖర్ ఈ కార్యక్రమానికి న్యాయ నిర్ణయతలుగా వ్యవహరించారు. ఈ ఆడిషన్ కార్యక్రమంలో 100 మందికి పైగా అభ్యర్థులు పాల్గొన్నట్టు సిరి కళాక్షేత్రం వ్యవస్థాపకులు అంబా మహేష్, సునీతలు తెలిపారు. యువ ప్రతిభను ప్రోత్సహించే లక్ష్యంతో నిర్వహించిన ఈ ఆడిషన్స్‌లో నటన, సంభాషణ, నృత్యం వంటి విభాగాల్లో పరీక్షలు నిర్వహించారు. ఎంపికైన వారికి షూటింగ్ లో పాల్గొనే అవకాశం కల్పించనున్నారు. సినిమా యూనిట్ సభ్యులు మాట్లాడుతూ, త్వరలోనే ఈ చిత్ర షూటింగ్ కుప్పంలో ప్రారంభమవుతుందని తెలిపారు. రాయలసీమ సాంస్కృతిక విలువలు, ప్రేమ, భావోద్వేగాలను ప్రతిబింబించే ఈ చిత్రం ప్రేక్షకులకు భిన్నమైన అనుభూతిని అందించబోతుందని తెలిపారు.

# గడప గడపకు బి.సి వాదం కరపత్రం విడుదల

### - ఓ బి సి విద్యార్థి సంక్షేమ సంఘం నాయకులు.






**చౌడేపల్లి ప్రతినిధి రిపబ్లిక్ న్యూస్**
ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని బీసీ వర్గాలపై విద్య, ఉద్యోగాలు మరియు రాజకీయాల్లో జరుగుతున్న అన్యాయాలను ప్రతి ఇంటికీ చేరువ చేస్తూ "గడప గడపకు బీ.సీ వాదం" పేరుతో చైతన్య కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నట్లు ఓబీసీ విద్యార్థి సంక్షేమ సంఘం ఈరోజు ప్రకటించింది. ఈ సందర్భంగా కరపత్రం విడుదల కార్యక్రమం తిరుపతి ప్రెస్ క్లబ్‌లో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ఓబీసీ విద్యార్థి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు డాక్టర్ ఉప్పర నాగేశ్వరరావు బీసీలకు 27% రిజర్వేషన్ ఇవ్వడానికి 40 సంవత్సరాలు పట్టింది అదే అగ్రవర్ణాలకు ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ ఇవ్వడానికి వారం ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ ఇవ్వడానికి వారం రోజులు పట్టిందని 6 ఇదేనా రాజ్యాంగం అమలు చేయడం అంటే అని మాట్లాడారు

# కుప్పం పరిధిలో త్రైత సిద్ధాంత భగవద్గీత ప్రచారం



**కుప్పం, రిపబ్లిక్ న్యూస్అక్టోబర్ 26:**
చిత్తూరు జిల్లా కుప్పం మండలం పరిధిలోని శివానందపురం, గుండ్లమడుగు, ఆలామరం గ్రామాల్లో ఆదివారం రోజు త్రైత సిద్ధాంతం ప్రబోధ సేవాసమితి ఇందూ జ్ఞాన వేదిక కుప్పం కమిటీ, శివరామపురం కమిటీ ఆధ్వర్యంలో భగవద్గీత ప్రచార కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం ప్రత్యేకంగా రూపొందించిన ప్రచార వాహనం ద్వారా ప్రజల్లో ఆధ్యాత్మిక అవగాహన పెంపొందించే దిశగా చేపట్టబడింది. కుప్పం కమిటీ అధ్యక్షులు కృష్ణ మాట్లాడుతూ కార్తీక పౌర్ణమి సందర్భంగా దీపాల వెలిగింపు వెనుక ఉన్న ఆధ్యాత్మిక భావన ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలని సూచించారు. సోమవారం ఆత్మజ్ఞానానికి, మంగళవారం మోక్షానికి ప్రతీక అని, ఆ జ్ఞానాన్ని జీవితంలో ఆచరణలో పెట్టాలని పేర్కొన్నారు. దీపం యొక్క ఆధ్యాత్మికతను వివరిస్తూ ప్రమిద మనిషి శరీరాన్ని సూచిస్తుందని, మట్టితో చేసిన ప్రమిదలు దేహానికి సమానమని తెలిపారు. రెండు వత్తులు జీవాత్మ, ఆత్మల కలయికకు సూచికగా పేర్కొన్నారు. వత్తులు వెలిగించే నిప్పు గురువు ఇచ్చే జ్ఞానం అని వివరించారు. నూనె మనిషి కర్మలకు సూచిక అని, కర్మ ఫలితమే జీవితం యొక్క కొనసాగింపు అని తెలిపారు. గురువు ఇచ్చిన జ్ఞానాగ్ని ఆరిపోకుండా వెలిగేలా ఉంచడం యోగమని, జీవుడు ఆత్మతో ఏకమై యోగసాధనలో నిమగ్నమవ్వాలని సూచించారు. రెండు వత్తులు కాలి పోయి, ప్రమిదలో నూనె అయిపోయిన తర్వాత దానిని మట్టిలో కలిపివేయడం అంటే జీవుడు కర్మరహితుడై మోక్షాన్ని పొందడం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో కమిటీల సభ్యులు కృష్ణమూర్తి, నాగరాజు, దేవరాజు, శరవణ, చందు, రంగప్ప, రాము, కళ్యాణి, వాణి, రాణి, భవాని, విమల తదితరులు పాల్గొన్నారు.

## కల్లూరు అర్బన్ : 34వ వార్డు నందు ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా రచ్చబండ - కోటి సంతకాల సేకరణ వైసిపి





**ఓర్వకల్లు ప్రతినిధి, అక్టోబర్ 26, (రిపబ్లిక్ న్యూస్)**
ఆదివారం నాడు,ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ప్రైవేట్ పరం చేయాలని కూటమి నిర్ణయానికి వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని ప్రారంభించి, ఇంటింటి దగ్గరకు వెళ్లి ప్రజలందరికీ చేత సంతకాల సేకరణలో పాల్గొని, వైయస్సార్సీపి సంక్షేమ పాలనకు మద్దతు ఇవ్వాలని పిలుపునిచ్చారు.కాటసాని రామ్ భూపాల్ రెడ్డి మాట్లాడుతూ..పేద ప్రజలకు విద్య వైద్యం అందుబాటులోకి తేవాలన్న ఒక మంచి ఉద్దేశ్యంతో మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ నిర్మించిన ఆధునిక దేవాలయాలను అమ్మకానికి పెట్టడం సిగ్గచేటు.. మెడికల్ కాలేజీలను ప్రైవేటీకరించడం అంటే దానికి అనుసంధానంగా ఏర్పడే బోధనాసుపత్రులను కార్పొరేట్ శక్తులకు అప్పనంగా కట్టబెట్టడం కిందకే వస్తుంది. పేద ప్రజలకు సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలను దూరం చేయాలన్న దురుద్దేశంతోనే కూటమి ప్రభుత్వం ఈ కుట్రలకు తెరతీసింది, దీనిని ఎంత మాత్రం సహించే ప్రసక్తే లేదు, అందులో భాగంగానే మన అధినాయకుడు వైయస్ జగన్ గారి పిలుపు మేరకు మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా రాష్ట్ర వ్యాప్తంగా కోటి సంతకాల సేకరణ కార్యక్రమం జరుగుతుందని పాణ్యం నియోజకవర్గంలో సైతం ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున పాల్గొని సంతకాలు చేయడం ద్వారా జయప్రదం చేయాలని ప్రజలకి పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్,వైఎస్ఆర్సీపీ కార్పొరేటర్లు, నాయకులు,వార్డులోని నాయకులు,మహిళలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# లంబాడీల రాజ్యాంగహక్కుల కోసం



**శ్రీశైలం 26 అక్టోబర్ రిపబ్లిక్ (న్యూస్):** లంబాడీల రాజ్యాంగహక్కుల కోసం. మాతాండాలో మా రాజ్యం మేము ఎంత మందిమో మాకు అంత వాటా అనే నినాదంతో జులై ఒకటో తేదీ 1997 వ సంవత్సరము ఆవిర్భవించిన నంగారా బేరి లంబాడి హక్కుల పోరాట సమితి సంఘము గత మూడు దశాబ్దాలుగా బంజారా జాతి ప్రజలను చైతన్య పరుస్తూ 500 జనాభా కలిగిన తండాలను ప్రత్యేక గ్రామపంచాయతీలు సాధించిన సంఘంలో పనిచేయుటకు పనిచేయుటకు ఆంధ్ర ప్రదేశ్ లంబాడి హక్కుల పోరాట సమితి. రాష్ట్ర అధ్యక్షులు ఆర్ కైలాస్ నాయక్ ఆదేశాల మేరకు శ్రీశైలం నియోజకవర్గం అధ్యక్షులు హనుమా నాయక్ ఆధ్వర్యంలో నిస్వార్ధంగా లంబాడీ సుగాలి ప్రజల కోసం తమ వంతుగా పనిచేయడానికి ముందుకు వచ్చిన దేశవత్ సురేంద్రనాయక్ కి శ్రీశైలం నియోజకవర్గం ఉప అధ్యక్షునిగా అలాగే శ్రీశైలం నియోజకవర్గం ప్రధాన కార్యదర్శి గా మూడవత్ సక్రు నాయక్ గారిని. ఎల్ హెచ్ పి ఎస్ కండువాను కప్పి వారికి పదవి బాధ్యతలు ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మేము సంఘము తరపున జాతి కోసము జాతి శ్రేయస్సు కోసము రాజ్యాంగ హక్కుల కోసము నీతి నిజాయితీగా మాకు బాధ్యతలు ఇచ్చిన సంఘానికి సపోర్టుగా ఉంటూ పని చేస్తామని చెప్పడం జరిగింది.

# రాష్ట్ర జూనియర్ తైక్వాండో ఛాంపియన్‌షిప్ జిల్లా కైవసం





**అనంతపురం క్రీడలు, అక్టోబర్ 26, (రిపబ్లిక్ న్యూస్):**
అనంతపురం నగరంలో జయ మణెమ్మ కళ్యాణమండపంలో రాష్ట్ర స్థాయి జూనియర్ తైక్వాండో పోటీలను రెండు రోజులు పాటు ఘనంగా నిర్వహించారు.రాష్ట్ర నలమూలల నుండి 130 మంది జూనియర్ తైక్వాండో క్రీడాకారులు పోటీల్లో పాల్గొన్నారు. హోరాహోరీగా పోటీలు జరిగాయి. ఈ పోటీలలో అనంతపురం జిల్లా జట్టు ఎక్కువ పాయింట్లు సాధించి ఓవరాల్ ఛాంపియన్షిప్ మొదటి స్థానం సాధించారు. ఓవరాల్ ఛాంపియన్షిప్ ద్వితీయ స్థానం కర్నూలు జిల్లా క్రీడాకారులు కైవసం చేసుకున్నారు. ఓవరాల్ ఛాంపియన్షిప్ మూడవ స్థానం వైజాగ్ జిల్లా కైవసం చేసుకుంది. ముగింపు కార్య క్రమానికి ముఖ్య అతిథిగా డిప్యూటీ కలెక్టర్, అహుడా సెక్రటరీ,ఫారెస్ట్ సెటిల్మెంట్ ఆఫీసర్ రామకృష్ణారెడ్డి హాజరై విజేతలకు ట్రోఫీలు అందచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడల్లో పాల్గొనని క్రీడకారులు ఓడిపోయినట్లు, క్రీడలలో పాల్గొని, పోరాడి ఓడినవారు కూడా గెలుచినట్లేనని అన్నారు. ప్రతి ఓటమి గెలుపునకు మెట్టుకావాలని ఆకాంక్షించారు. ఈ పోటీల్లో గెలుపొందిన క్రీడాకారులు జాతీయ స్థాయిలో పాల్గొని తమ జిల్లాకు రాష్ట్రానికి పేరు తేవాలని కోరినారు. ఈ కార్యక్రమానికి గౌరవ అతిథిగా బొంబాయి రమేష్ నాయుడు హాజరై రిఫరీలకు మెమెంటోలను ప్రధానం చేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ క్రీడల అభివృద్ధికి నావంతు సహాయ సహకారాలందిస్తానన్నారు.

**జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైన జట్టు వివరాలు**

క్యోరిగి జూనియర్ బలుర జట్టు : అండర్ 45 గౌతమ్ (అనంతపురం),అండర్ 48 శివరామ (కర్నూల్),అండర్ 51జ్యోతి నివాస్(అనంతపురం),అండర్ 55 (రోహిత్) కృష్ణ, అండర్ 59 పటేల్ పూణీత్ (కర్నూల్), అండర్ 63 జంశీర్ హుస్సేన్ (కర్నూల్), అండర్ 68 విశ్వ రావు (కర్నూల్), అండర్ 73 (నవదీప్)కృష్ణ ,అండర్ 78 అర్జున్ కుమార్ (కడప),

**క్యోరిగి జూనియర్ బాలికల జట్టు :** అండర్ 42 శ్రీవల్లి (అనంతపురం), అండర్ 44 హరిణి (అనంతపురం ), అండర్ 46 ప్రవల్లిక, (వైజాగ్ ) అండర్ 49-వి. దివ్య (వైజాగ్ ) అండర్ 52 గగనామృత (కర్నూల్) అండర్ 55 ముస్కాన్ మైస (అనంతపురం ) అండర్ 68 దీపికా( నెల్లూరు).

**పూమ్సే జట్టు :** మనోజ్ కుమార్,కౌసిక్,సుకుమార్, బెనెల్, దీపిక, సాయికుమార్, రిషిష్ట.
గెలుపొందిన తైక్వాండో క్రీడాకారులను ఆర్గనైజింగ్ కమిటీ రాష్ట్ర సాంకేతిక ఇంచార్జి అఖిల్, భగత్, శాంతరాజ్, రామంజి తులసి వెంకటేష్ రాజేష్



,రామ్మోహన్ రెడ్డి అభినందించారు. భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాక్షించారు. ఎంపిక అయిన క్రీడాకారులునవంబర్ నెల 1,2,3 తేదీలలో బెంగళూరులో జరగనున్నజాతీయ స్థాయి తైక్వాండో పోటీలలో పాల్గొంటారు.

## ముంతా తుఫాన్ పట్ల అప్రమత్తంగా ఉండాలి

### : తహసిల్దార్ పార్వతి



**చౌడేపల్లి ప్రతినిధి అక్టోబర్ 26 రిపబ్లిక్ న్యూస్**
ముంతా తుఫాన్ పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తాసిల్దార్ పార్వతి అన్నారు చౌడేపల్లి మండలం నందు ముంతా తుఫాన్ కారణంగా సమస్యలు ఏవైనా వస్తే తమ దృష్టికి తీసుకురావాలన్నారు జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మండల వ్యాప్తంగా రైతులు ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు రాబోయే మూడు రోజుల్లో తుఫాన్ కారణంగా అవాంఛనీయ సంఘటనలు జరుగుతాయన్న ముందస్తుగా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు కల్వర్టులు వాగులు చెరువులు పరివాహక ప్రాంతాల్లో ఉన్న ప్రజలు మరింత అప్రమత్తంగా ఉండి లోతట్టు ప్రాంతాల్లో నీరు చేరిన యెడల ముందస్తుగా అందుబాటులో గల సచివాలయ సిబ్బందికి తెలియజేయాలన్నారు రాబోయే మూడు రోజులు అత్యవసరమైతే తప్ప ప్రయాణాలు చేరాదన్నారు వేగంగా గాలులు వీచే అవకాశం ఉన్నందున ఎత్తైన చెట్లు కరెంటు తీగలు ఉన్నచోటకి వెళ్లకూడదని తెలియజేశారు. ఏదైనా శిథిలావస్థ కట్టడాలు ఉన్న ఎడల ముందస్తుగా ఆ ప్రాంతం నుండి ఖాళీ చేయాలని తెలియజేశారు వాగులు వంకలు చెరువులు దగ్గరకు చిన్నపిల్లలను పంపనీయకుండా తల్లిదండ్రులు తగు చర్యలు తీసుకోవాలన్నారు వృద్ధులు పిల్లలు గర్భిణీ స్త్రీల పట్ల జాగ్రత్త వహించాలన్నారు చౌడేపల్లి మండలం నందు అన్ని చెరువులు చిన్నచిన్న కుంటలు నిండి మరవపోతున్నాయని ఎవరు చెరువుల వద్దకు వెళ్లకూడదు అన్నారు ప్రజలు అందరికీ అధికారులు సిబ్బంది అందుబాటులో ఉండి సేవలందిస్తున్నట్లు వివరించారు గ్రామస్థాయి నుంచి మండల స్థాయి వరకు ప్రతి ఒక్క అధికారి రాబోయే మూడు రోజులపాటు కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.ఏదైనా అత్యవసరమైన 9491077071, 6301181477 నెంబర్లకు సమాచారం అందించాలన్నారు.



### నిశ్చితార్థ వేడుకలు పాల్గొన్న నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి

**సంగారెడ్డి జిల్లా స్టాపర్, అక్టోబర్ 27ప్రజా రిపబ్లిక్ న్యూస్**
నారాయణఖేడ్ నియోజకవర్గంనిజాంపేట్ మండల కేంద్ర ఆప్తులు సీనియర్ కాంగ్రెస్ నాయకులు లింగారెడ్డి మాజీ ఎంపీటీసీ గారి కుమార్తె యొక్క నిశ్చితార్థ వేడుకలు %N% కన్వెన్షన్ హాల్లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేసిన నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి, వారితో పాటు తదితర ముఖ్య నాయకులు పాల్గొని నూతన వధూవరులను శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.

# అత్యంత పారదర్శకంగా మద్యం లాటరీ ప్రక్రియ నిర్వహణకు పటిష్టఏర్పాట్లు

## మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

**మెదక్ జిల్లా ప్రతినిధి అక్టోబర్ 26( రిపబ్లిక్ న్యూస్)**
అత్యంత పారదర్శకంగా మద్యం లాటరీ ప్రక్రియ నిర్వహణకు పటిష్ట ఏర్పాట్లు చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు.ఆదివారం మెదక్ పట్టణంలోని శ్రీ వెంకటేశ్వర గార్డెన్స్, బోధన్ రోడ్, మెదక్ ఫంక్షన్ లాటరీ నిర్వహణ ఏర్పాటులను కలెక్టర్ పరిశీలించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2025 – 27 సంవత్సరాలకు మెదక్ జిల్లా లోని ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని %గా%4 మద్యం షాపుల దరఖాస్తు ప్రక్రియ తేదీ 23.10.2025 రోజున ముగిసిందని తెలిపారు.మెదక్ జిల్లాలోని మొత్తం (49) మద్యం షాపులకు గాను (1420) దరఖాస్తులు స్వీకరించడం జరిగింది. దరఖాస్తు ఫీజు రూపంలో 42 కోట్ల 60 లక్షల రూపాయల ఆదాయం ఆర్జించడం జరిగిందన్నారు.






తేదీ 27.10.2025 సోమవారం రోజున మద్యం షాపుల కేటాయింపుకు సంబంధించిన లాటరీ ప్రక్రియను మెదక్ పట్టణంలోని శ్రీ వెంకటేశ్వర గార్డెన్స్, బోధన్ రోడ్, మెదక్ ఫంక్షన్ హాల్ నందు ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో ఉదయం 11 గంటలకు నిర్వహించడం జరుగుతుందన్నారు. మెదక్ జిల్లాలోని మద్యం షాపులకు దరఖాస్తు చేసిన దరఖాస్తుదారులు లేదా ఆర్థరైజ్డ్ రెప్రెసెంటేటివ్ తేదీ 27.10.2025 సోమవారం రోజున ఉదయం 9.30 గంటలకల్లా శ్రీ వెంకటేశ్వర గార్డెన్స్ నందు హాజరు కావాలన్నారు. దరఖాస్తుదారులు లేదా ఆర్థరైజ్డ్ రెప్రెసెంటేటివ్ ఈ కార్యక్రమానికి హాజరు కావడానికి వారు దరఖాస్తు చేసిన సమయంలో వారికి ఇచ్చినటువంటి రసీదు %cum Entry pass% ఒరిజినల్ ను తీసుకొని హాజరు కావాల్సి ఉంటుందని కోరారు ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# రైతులు దళారులను నమ్మి రైతులు మోసపోవద్దు

**ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు సెంటర్ లోనే ధాన్యాన్ని విక్రయించాలి.**

**నాణ్యమైన ఉచిత విద్యుత్ రైతాంగానికి అందాలి**





**మెదక్ జిల్లా ప్రతినిధి అక్టోబర్ 26( రిపబ్లిక్ న్యూస్)**
అదివారం మెదక్ మండల రాజ్ పల్లి గ్రామంలో విస్తృతంగా పర్యటించిన జిల్లా కలెక్టర్ ఫ్యాక్స్ కొనుగోలు కేంద్రంన్నీ , 33 /11 సబ్ స్టేషన్ను తనిఖీ చేశారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో, సబ్ స్టేషన్ లో పలు రికార్డులను పరిశీలించారు. ధాన్యం సేకరణ తీరును, మాశ్చరైజేషన్ను అడిగి తెలుసుకున్నారు. విద్యుత్ ఏ విధంగా సరఫరా అవుతుందో ఎన్ని గంటలు రైతులకు అందిస్తున్నారు వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ మెదక్ జిల్లా వ్యాప్తంగా 498 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని,కేంద్రాల దగ్గర రైతులు ధాన్యాన్ని ఆరబెడుతున్నారని అందులో మాయిచ్చరైన ధాన్యానికి టోకెన్ అందిస్తున్నామని తెలిపారు. టోకెన్ అందించడంతోపాటు మిల్లులకు కూడా ట్యాగింగ్ ఇచ్చేస్తున్నామన్నారు. ధాన్యం సరఫరాకు వాహనాలన్నీ సిద్ధంగా ఉన్నాయని స్పష్టం చేశారు. ధాన్యం కొనుగోలు బిల్లులు త్వరగా చెల్లించేందుకు కూడా ప్రణాళిక సిద్ధం చేశామన్నారు. రైతులు దళారులను నమ్మి రైతులు మోస పోవద్దని,ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు సెంటర్ లోనే ధాన్యాన్ని విక్రయించాలని వెల్లడించారు. నిరంతర నాణ్యమైన ఉచిత విద్యుత్ రైతులకు అందాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు

## రాయికల్ ప్రభుత్వ కళాశాల మౌలిక వసతుల కొరకు

# 17 లక్షలు మంజూరి తో 'శంకుస్థాపన'..

## -జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్

**రాయికల్ పట్టణం అక్టోబర్ 26, ( రిపబ్లిక్ న్యూస్)**
విద్యతో మనిషి ఉన్నతమైన శికరానికి అధిరోహించవచ్చని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యా వ్యవస్థ పటిష్టానికి ఎన్నో విధాలుగా కృషి చేస్తుందని జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ అన్నారు జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణం ఊగివాగువద్ద వున్నా ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 17 లక్ష రూపాయల నిధులతో కళాశాల మౌలిక వసతులు కల్పనకు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో డాక్టర్ సంజయ్ కుమార్ మాట్లాడుతూ తల్లిదండ్రులు నిత్యం పిల్లలను కనిపెడుతూ చదువులో వారిని ప్రోత్సహి%శీ%చాలని ఫీజు రియంబర్స్మెంట్ పథకంతో ప్రభుత్వ కళాశాలలో కొంత విద్యార్థులు సంఖ్య తగ్గిందని ప్రైవేట్ కళాశాల దీటుగా ప్రభుత్వ కళాశాలలో విద్య బోధనపై క్వాలిఫై అయినా లెక్చరర్ లతో విద్యను ప్రభుత్వ కళాశాలలో చదివిన విద్యార్థులకు ఉన్నత చదువులలో రిజర్వేషన్ పద్ధతి అవలంబిస్తున్న రాష్ట్ర విద్యాశాఖ మంత్రిగా ఉన్న మన తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్యకు అత్యంత ప్రాధాన్యతహిస్తూ అత్యధిక నిధులు కేటాస్తున్నాడుఅని తెలిపారు





కార్యక్రమంలో కళాశాల విద్యార్థులు బస్ సౌకర్యం కోసం ఎమ్మెల్యే సంజయ్ కుమార్ కు వినతిపత్రము ఇచ్చారు ఆయన సానుకూలంగా స్పందించి ఆర్టీసీ అధికారులతో మాట్లాడి బస్సు సౌకర్యాన్ని కృషిచేస్తానని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో రాయికల్ మున్సిపల్ కమిషనర్ మనోహర్ గౌడ్ తాసిల్దార్ నాగార్జున ఎంపీడీవో బింగి చిరంజీవి ఇరిగేషన్ ఈ ఈ ఏ హెచ్ కాన్ రాయికల్ సింగిల్ విండో అధ్యక్షులు ఏనుగుమల్లారెడ్డి రాయికల్ మాజీ మున్సిపల్ చైర్మన్ మోర హనుమాన్లు జిల్లాఇంటర్ విద్యాశాఖ అధికారి నారాయణ కళాశాల ప్రిన్సిపాల్ రాజేష్ రాయికల్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొండూరు రవీందర్రావు రాయికల్ మార్కెట్ కమిటీ మాజీ అధ్యక్షులు గన్నే రాజరెడ్డి బోర్ల పెల్లి కోల శ్రీనివాస్ సామర్లవేణు మోరరామ్మూర్తి శ్రీనివాస్ గౌడ్ గంగారెడ్డి మరియు మండల నాయకులు విద్యార్థులు పాల్గొన్నారు

# భూపతిపూర్ లో వినాయకుడి ప్రతిష్ట





**రాయికల్ పట్టణం,అక్టోబర్ 26, ( రిపబ్లిక్ న్యూస్)**జగిత్యాల జిల్లా రాయికల్ మండలం భూపతిపూర్ లో ఘనంగా వినాయక ప్రతిష్ట,జరిగింది భూపతిపూర్ హనుమాన్ ఆలయంలో వినాయక ప్రతిష్ట కార్యక్రమం వైభవంగా నిర్వహించడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో అర్చకులు చెరుకు మహేశ్వర శర్మ, మహేష్ శర్మ, ఆలయ కమిటీ నిర్వాహకులు కాయితీ మురళి, మాజీ సర్పంచ్ జక్కుల చంద్రశేఖర్, మాజీ ఉపసర్పంచ్ అన్నవేణి వేణు, బొడ్డుపల్లి విజయ్, పొడకంటి హరీష్, మామిడాల నాగరాజు, కొమ్మదిలీప్, గంగరాజాం, గోపి, అరవింద్, శంకర్ మరియు మహిళా భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

## పలువురినీ పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్ రెడ్డి,





**సంగారెడ్డి జిల్లా స్టాపర్, అక్టోబర్ 27ప్రజా రిపబ్లిక్ న్యూస్**
మనూర్ మండల కేంద్రంలో మరియు ధన్వార్, ఉసిరికేపల్లి, బాదల్ గావ్, డావూర్ గ్రామాలలో ఇటీవల మరణించిన పలువురు కుటుంబ సభ్యులను ఇంటికి వెళ్లి వారిని పరామర్శించి ధైర్యాన్ని చెప్పిన నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహారెడ్డి భూపాల్ రెడ్డి,వారితోపాటు మండల పార్టీ అధ్యక్షులు విఠల్ రావు పటేల్,మాజీ జెడ్పిటిసి నాగేందర్ పటేల్, మాజీ సర్పంచులు నాగప్ప, జనార్దన్ రెడ్డి, రాజేందర్ రావు,నాయకులు కిషన్ రావు పటేల్, మన్నన్, గాలిరెడ్డి, నర్సింలు, విఠల్, నరసింహారెడ్డి, విఠల్,హనుమారెడ్డి, ఖదీర్,వెంకట్ రావు,గణపతి, తదితరులు ఉన్నారు.

## అల్లిపూర్ వేలుమా సంక్షేమ సంఘ భవనానికి రెండు లక్షలు మంజూరు

### -ఎమ్మెల్యే సంజయ్ కుమార్



**రాయికల్ పట్టణం,అక్టోబర్ 26, ( రిపబ్లిక్ న్యూస్)**
జగిత్యాల జిల్లా రాయికల్ మండలం అల్లీపూర్ పద్మనాయక వెలుమ సంక్షేమ సంఘం సభ్యులు డాక్టర్ ఎం సంజయ్ కుమార్ ఆయన కాంప్ కార్యాలయంలో కలిశారు ఈ సందర్భంగా వెలుమ సంక్షేమ సంఘ భవనానికి రెండు లక్షల నిధులు మంజూరు చేసినందుకు గాని ఎమ్మెల్యేకు ధన్యవాదాలు తెలిపారు ఈ కార్యక్రమంలో వేలుమ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు ఆయిల్ లేని సాగర్ రావు సంక్షేమ సంఘం సభ్యులు పాల్గొన్నారు

# శ్రీనివాస మిత్రుల ద్వితీయ వార్షికోత్సవం

## శ్రీనివాసుల సమావేశానికి రామపాదుకలు

**రాయికల్ పట్టణం, అక్టోబర్ 26,( రిపబ్లిక్ న్యూస్)**
జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణం అయోధ్యలో బలరాముని ఆలయంలో పూజలు అందుకున్న బంగారు రామపాదుకలు దర్శన నిమిత్తం తెలంగాణ శ్రీనివాసుల సేవా సంస్థ ద్వితీయ వార్షికోత్సవం సందర్భంగా శ్రీనివాసుల మిత్రుల అందరికీ దర్శనం కోసం కరీంనగర్ వచ్చాయి ఈ సమావేశానికి హాజరైన ప్రతి శ్రీనివాసుడు అదృష్టవంతులే రామ పాదుకలు శ్రీనివాసులకు దర్శనం కల్పించుటకు సురేష్ ఆత్మరామ్ మహారాజ్ గురువు తీసుకువచ్చారు, గురువు హృదయపూర్వక పాదాభివందనాలు అని వ్యవస్థాపక చైర్మన్ శ్రీనివాస రెడ్డి ఊట్కూరి తెలిపారు, తెలంగాణ శ్రీనివాస సేవ సంస్థ ద్వితీయ వార్షికోత్సవానికి, మన రాయికల్ మండలం శ్రీనివాసుల సేవాసమితి వ్యవస్థాపకులు కటకం శ్రీనివాస్, ఎనగందుల శ్రీనివాస్ శ్రీనివాస్,అంకం శ్రీనివాస్, తాటిపాముల శ్రీనివాస్, బాలే శ్రీనివాస్ మైలారం శ్రీనివాస్, సా మల్ల శ్రీనివాస్ ,కాకరి శ్రీనివాస్, మేకల శ్రీనివాస్, చల్ల శ్రీనివాస్ నగవత శ్రీనివాస్ ,సాంబార్ శ్రీనివాస్, ఉడుత శ్రీనివాస్, మండలోజు శ్రీనివాస్ హాజరైనారు హాజరైనారు





# సింగసముద్రం గ్రామ పంచాయతీ

# YSR పార్టీ అధ్యక్షులు గా " శివాజీ "



**కుప్పం, అక్టోబర్ 26 ( రిపబ్లిక్ న్యూస్ )** మాజీ ముఖ్యమంత్రి వర్యులు జగన్ మోహన్ రెడ్డి, మరియు Ex MLC KRJ భరత్ అదేశాల మేరకు, రామకుప్పం మండలం, స్థానిక సింగసముద్రం గ్రామ పంచాయతీ లో జరిగిన వైస్సార్సీపీ,గ్రామ ప్లినారి సమావేశలకి ముఖ్య అతిథి గా రామకుప్పం మండలం %YCP% అధ్యక్షులు బాబు రెడ్డి, %Ex MLC% భరత్ గారి వ్యక్తి గత కార్యదర్శి మురుగేష్, చంద్ర రెడ్డి గార్లు పాల్గొని వీరు మాట్లాడుతూ కార్యకర్తలకు అండగా ఉంటామని, కూటమి పాలనలో జరిగే అక్రమ కేసులకు తలవంచకుండా దెర్యంగా ఉండాలని తెలియజేశారు.సింగసముద్రం గ్రామ పంచాయతీ %YSRCP% గ్రామ పంచాయతీ అధ్యక్షులుగా శివాజీ,ప్రధాన కార్యదర్శి గా టి వి శంకర్, యూత్ అధ్యక్షులుగా వి సెల్వరాజు సోషియల్ మీడియా కన్వీనర్ గా జి సుబ్రమణ్యం లు ఏకగ్రీవంగా ఎన్నికైనారు. ఈ కార్యక్రమంలో రామకుప్పం మండల యూత్ ప్రెసిడెంట్ యస్వంత్,కేంచినాబల్ల భారకత్ ఊళ్ళ, %YCP% నాయకులు సత్యరాజ్, నారాయణప్ప, నాగభూషణం, పచ్చరామాకులపల్లి మంజునాథ్, కోటచేను మురళి వార్డు మెంబెర్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఈ రోజు రామకుప్పం మండలం బైపరెడ్ల పల్లి గ్రామ పంచాయతీ YSRCP గ్రామ కమిటి నియమించబడ్డారు





**రామకుప్పం రిపబ్లిక్ న్యూస్ 26**అధ్యక్షులుగా వెంకట్రామ రెడ్డి, ప్రధాన కార్యదర్శి గా జయరామ రెడ్డి, యూత్ అధ్యక్షులుగా అమరేష్, సోషియల్ మీడియా కన్వీనర్ గా సుధాకర్ రెడ్డి సింగ సముద్రం అధ్యక్షులుగా సి శివాజీ ప్రధాన కార్యదర్శి గా టి వి శంకర్ యూత్ అధ్యక్షులుగా వి సెల్వరాజు సోషియల్ మీడియా కన్వీనర్ గా జి సుబ్రమణ్యం, 89 పెద్దూరు అధ్యక్షులు గా ఎం మణి, ప్రధాన కార్యదర్శి గా వి మురుగేష్ యూత్ అధ్యక్షులుగా ఎన్ చంద్రబాబు, సోషియల్ మీడియా కన్వీనర్ గా వి ప్రకాష్ లు ఏకగ్రీవంగా ఎన్నికైనారు ఈ కార్యక్రమంలో MPTెంకటరమణ %MLC KRJ% భరత్ గారు పాల్గొన్నారు.

# ప్రజాసేవ లక్ష్యంగా ఒగ్గు సాయికుమార్

**ఆందోల్ నియోజకవర్గం అక్టోబర్ 26( రిపబ్లిక్ న్యూస్)**
ఆందోల్ నియోజకవర్గం ఆందోల్ మండలం నేరేడు గుంట గ్రామానికి చెందిన వాస్తవ్యుడు ప్రజా సేవే లక్ష్యంగా గ్రామంలో యువత ముందుకు రావాలనే ఉద్దేశంతో ఇప్పటికే ఎన్నో కార్యక్రమాలు గ్రామంలో ఉన్నటువంటి దీపావళి పండగను పురస్కరించుకొని గ్రామంలో ఉన్న పిల్లలందరికీ క్రాకర్స్ పంచడం వికలాంగులుగా ఉన్నటువంటి కొంతమందికి ట్రై సైకిల్లు ఇప్పియడం ఎవరికైనా ఇంట్లో ఆపద ఉన్నది అని ఆయన దృష్టికి రాగానే ఆయన ఆయన బృందం కలిసి వెంటనే స్పందించి బాధలు తీర్చడమే కాదు గ్రామస్తులు అవకాశం కల్పిస్తే స్థానిక సంస్థ ఎన్నికల్లో సర్పంచిగా పోటీచేసి గ్రామాన్ని ముందంజలో ఉంచుతానని గ్రామస్తులందరికీ భరోసాను కల్పిస్తూ గ్రామంలో వడ్డే దశరథ అకాల మరణం చెందడంతో ఆయన బృందంతో వారి ఇంటికి వెళ్లి ఇంటి కుటుంబానికి మనోధైర్యాన్ని ఇస్తూ ఆర్థిక సాయం చేయడం జరిగింది మంచి మనసున్న వ్యక్తికి అవకాశం కల్పించి ఊరును ఊర్లో ఉన్న అందర్నీ బాగోగులు చూసుకుంటూ ముందుకు తీసుకుపోతానంటూ గ్రామంలో అందరికీ భరోసానిస్తూ ధైర్యాన్ని నెలకొల్పుతూ ముందుకు సాగుతున్న మీ ఒగ్గు సాయికుమార్



## తెలంగాణలో యాదవులు రాజ్యాధికారం కోసం పోటి పడాలి

### -జగిత్యాల జిల్లా వ్యవస్థాపక అధ్యక్షుడు గనావేణి మల్లేష్ యాదవ్

**రాయికల్ పట్టణం**
**అక్టోబర్ 26,( రిపబ్లిక్ న్యూస్)**
తెలంగాణ రాష్ట్రంలో యాదవులు ముందుండాలని రాజ్యాధికారం కోసం మనం పోటీ పడాలని మనము ఉన్నామని అనుకోవాలని జగిత్యాల జిల్లా వ్యవస్థాపక అధ్యక్షుడు ఘనవేని మల్లేష్ యాదవ్ ఆదివారం జగిత్యాల జిల్లా రాయికల్ మండలం కొత్తపేట యాదవ సంఘం సభ్యుల సమావేశంలో ఆయన మాట్లాడారు యాదవులు రాజకీయ రంగంలో చైతన్యం సంపాదించుకొని గ్రామస్థాయి నుంచి రాష్ట్రస్థాయి వరకు న్యాయకత్వం వహించాలన్నారు యాదవ్ ఐక్యతతోని సామాజిక రాజకీయ బలోపేతం సాధ్యమన్నారు 51 మంది కొత్తగా సభ్యులు చేరగా రసీదులు అందజేశారు



# జిల్లా వ్యాప్తంగా ఆరు పోలీస్ స్టేషన్ల పరిధిలలో కార్డన్ సెర్చ్ ఆపరేషన్

**అసాంఘిక, సంఘ విద్రోహశక్తుల ఆట కట్టించి నేర రహిత జిల్లాగా తీర్చిదిద్దడమే లక్ష్యం**

**అనుమానిత ప్రాంతాలు, రౌడి షీటర్ల అనుమానస్పద వ్యక్తుల ఇళ్ళల్లో విస్తృత సోదాలు**

**111 క్వార్టర్ బాటిళ్ళు, 8 బీర్లు, 24 మోటార్ సైకిళ్ళు స్వాధీనం**

**తక్షణ పోలీస్ సహాయం కొరకు 112 టోల్ ఫ్రీ నంబర్ కు కాల్ చేయండి**



**నంద్యాల క్రైం, అక్టోబర్ 26, (రిపబ్లిక్ న్యూస్):** జిల్లా వ్యాప్తంగా శాంతిభద్రత పరిరక్షణ చట్ట వ్యతిరేక కార్యకలాపాల నియంత్రణ ప్రజల భద్రతకు భరోసా కల్పించేందుకు కార్డెన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించాలన్న నంద్యాల జిల్లా ఎస్పీ సునీల్ షెరాన్ ఆదేశాల మేరకు నంద్యాల జిల్లా వ్యాప్తంగా ఆయా పోలీస్ స్టేషన్ అధికారులు, సర్కిల్ ఇన్స్పెక్టర్ వారి ఆధ్వర్యంలో ఆదివారం తెల్లవారుజామున కార్డెన్ అండ్ సర్చ్ ఆపరేషన్ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా 111 (180 ఏం.ఎల్) క్వాటర్ బాటిళ్లు,08 బీర్లు, 24 మోటార్ సైకిల్ లను స్వాధీనం చేసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా పోలీస్ అధికారులు మాట్లాడుతూ గ్రామాల్లో శాంతిభద్రతల పరిరక్షణ, నేరాలను నివారించడమే లక్ష్యంగా, గ్రామాలలో ఎలాంటి గొడవలు అల్లర్లు జరగకుండా నివారించుటకు పోలీసులు ప్రజల కొరకు ఉన్నారనే భరోసా కల్పించడం కొరకు ఈ కార్డెన్ అండ్ సర్చ్ ఆపరేషన్ నిర్వహించడం జరిగిందని తెలియజేశారు. ఈ సెర్చ్ ఆపరేషన్ లో పోలీస్ అధికారులు, సిబ్బంది బృందాలుగా ఏర్పడి గ్రామంలోని అనుమానితులు, నేర చరిత్ర గల వారి ఇళ్లలో సోదాలు నిర్వహించి అక్రమ మద్యం కలిగి ఉన్న వ్యక్తులను అరెస్టు చేసి క్వార్టర్ బాటిళ్లను స్వాధీనం చేసుకోవడంతో పాటు సరైన ధ్రువపత్రాలు లేని మోటార్ సైకిలను స్వాధీనం చేసుకోవడం జరిగినది. రోడ్డు ప్రమాదాల నివారణలో భాగంగా ప్రతి ఒక్కరూ మోటార్ సైకిల్ పై ప్రయాణించేటప్పుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, హెల్మెట్ ధరంచనిచో జరిగే ప్రమాదములు, ఆటోలలో ప్రయాణికులను పరిమితికి మించి రవాణా చేయడంవలన కలుగు ప్రమాదములు, ఓవర్ స్పీడ్, డ్రైవింగ్ లైసెన్స్,



వాహనము యొక్క ఆర్.సి, ఇన్సూరెన్స్ యొక్క ప్రాధాన్యత, డయల్ యువర్ 112 కాల్ యొక్క ప్రాధాన్యత గురించి,తదితర అంశాలపై అవగాహన కల్పించడం జరిగిందన్నారు. ఏవరైనా చట్టవ్యతిరేక కార్యకలపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని, పోలీసు అధికారులు హెచ్చరించారు. కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ లు నిరంతరం కొనసాగుతుంటాయని పేర్కొన్నారు.

# మైనర్ డ్రైవింగ్ పై స్పెషల్ డ్రైవ్ నిర్వహించిన ట్రాఫిక్ పోలీసులు.

**22 మంది మైనర్లకు కౌన్సిలింగ్, ఒక్కొక్కరికి 5,000/- జరిమాన**

**నంద్యాల ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ మల్లికార్జున గుప్తా**



**నంద్యాల క్రైం, అక్టోబర్ 26, (రిపబ్లిక్ న్యూస్):** రోడ్డు ప్రమాదాల నివారణ కార్యక్రమంలో భాగంగా నంద్యాల జిల్లా ఎస్పీ సునీల్ షెరాన్ ఆదేశాల మేరకు నంద్యాల సబ్ డివిజన్ ఏఎస్పీ ఎం.జావళి సూచనలతో ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ మల్లికార్జున గుప్తా ఆధ్వర్యంలో ట్రాఫిక్ పోలీసులు పట్టణ కేంద్రంలో మైనర్లు వాహనాలు నడపడం పై ప్రత్యేక డ్రైవ్ నిర్వహించబడింది. ఈ సందర్భంగా 22మంది మైనర్లు చట్టవిరుద్ధంగా ద్విచక్ర వాహనాలు నడుపుతున్నట్లు గుర్తించి, ఒక్కొక్కరికి 5,000/- జరిమాన విధించడంతో పాటు వారిని తల్లిదండ్రులు, సంరక్షకులను స్టేషన్ వద్దకు పిలిపించి రహదారి భద్రత, మైనర్ల వాహన నడపడం వల్ల కలిగే చట్టపరమైన పరిణామాలు, బాధ్యతగల పర్యవేక్షణ అవసరంపై అవగాహన కల్పించారు. అదనంగా, మైనర్లకు ట్రాఫిక్ నియమాలు సురక్షిత డ్రైవింగ్ పద్ధతులపై ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ కౌన్సిలింగ్ ఇవ్వడం జరిగింది.

# ఘనంగా శ్రీ లక్ష్మీ చెన్నకేశవస్వామి ఆలయ పాలక మండలి ప్రమాణస్వీకారం



**మహానంది అక్టోబర్ 26( రిపబ్లిక్ న్యూస్) :**



మహానంది మండలం బుక్కాపురం గ్రామంలో శ్రీ లక్ష్మీ చెన్నకేశవస్వామి ఆలయ పాలక మండలి ప్రమాణస్వీకార కార్యక్రమం ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఆలయ ఈవో స్వర్ణముఖి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా కేసీ కెనాల్ ప్రాజెక్ట్ ఛైర్మన్ బన్నూరు రామలింగారెడ్డి హాజరయ్యారు. అతిధులుగా ఆత్మకూరు మార్కెట్ యార్డు డైరెక్టర్ మారెడ్డికుమారి, క్లస్టర్ ఇంచార్జి మౌలీశ్వరరెడ్డి, తెలుగుగంగ డిస్ట్రిబ్యూటరీ కమిటీ సభ్యులు గుద్దేటి నాగరాజు హాజరయ్యారు. ఆలయ ఛైర్మన్ గా రావూరి రమేష్, ఎక్స్ అఫీషియో సభ్యునిగా రెంటచింతల రామ్మూర్తిశర్మ, ధర్మకర్తలుగా సుంకరి ప్రహ్లాదుడు, బొందలిమదన్ సింగ్, మంగలివెంకటరమణ, పన్నంగి వరలక్ష్మి, జరిపిటి లింగమ్మ, నాగపురి జ్యోతి, పగుడంచుల సరోజ చేత ఆలయ పర్యవేక్షకులు హరిప్రసాద్ రెడ్డి ప్రమాణం చేయించారు. ఈ సందర్భంగా రామలింగారెడ్డి మాట్లాడుతూ ఆలయ అభివృద్ధి కి అన్నివిధాలా సహకరిస్తామన్నారు. ఆలయ భూములు అన్యాక్రాంతం కాకుండా పాలకమండలి సభ్యులు రీసర్వేలో నిరంతరం పర్యవేక్షించాలన్నారు. గ్రామస్థులంతా కలసి చైర్మన్ రమేష్ ను ఎన్నుకోవడం జరిగిందన్నారు. ప్రతి ఒక్కరూ కమిటీకి సహకరించాలని కోరారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు మారెడ్డి సుబ్రమణ్యం, కాకర్లశివ, జనసేన నాయకుడు మారెడ్డి రామయ్య, గ్రామ నాయకులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు

# కార్తీక పౌర్ణమి మొదటి ఆదివారం, శ్రీవల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్యం ప్రత్యేక పూజలు అభిషేకాలు,



**పాణ్యం,ప్రతినిధి,26,అక్టోబర్, (ప్రజా రిపబ్లిక్ న్యూస్),** మండలంలోని కొత్తూరు గ్రామంలో వెలసిన శ్రీవల్లీ దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారికి ఆలయ ఈవో యం.రామక్రిష్ణ ఆధ్వర్యంలో కార్తీక మాసం మొదటి ఆదివారం సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయంలో శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి, నాగలింగేశ్వర స్వామి వారికి ఆలయ ప్రధాన అర్చకులు కంపమల్ల సురేష్ శర్మ, కంపమల్ల నారాయణ శర్మ ఆధ్వర్యంలో తెల్లవారుజామున బ్రహ్మ ముహూర్తంలో స్వామివారికి గంధం అభిషేక పూజలు, మహా రుద్రాభిషేకం, అర్చన కార్యక్రమాలు నిర్వహించి ప్రత్యేకంగా అలంకరించారు. ఈ సందర్భంగా భక్తులు స్వామి వారికి కాయకర్పూరం సమర్పించి తీర్థప్రసాదాలు అందుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు మరియు ఆలయ సిబ్బంది సుబ్బారెడ్డి, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. విచ్చేసిన భక్తాదులందరూ విశేషంగా స్వామి వారిని దర్శించుకున్నారు.ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు మాట్లాడుతూ మాసాల్లోకెల్లా ఉత్తమైన మాసం కార్తీక మాసం. ఆధ్యాత్మికంగా దివ్యమైన కార్తీక మాసము స్నానములకు, వివిద వ్రతములకు శుభప్రదమైనది. సర్వ మంగళకర మాసమైన కార్తీక మాసంలో శివ కేశవులను పుజిస్తారు. సూర్యోదయానికి ముందే బ్రహ్మ మూహూర్తంలో అభ్యంగన స్నానమాచరించి ఈ నెలలో వెలిగించే దీపం శుభకరం అని అన్నారు. కార్తీక మాసం మొదటి ఆదివారం సందర్భంగా కొత్తూరు సుబ్బరాయునిలో ఉదయం నుంచి భక్తులు మరియు అయ్యప్ప స్వాములు పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. ఆదివారం సెలవు దినం కావడంతో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. విచ్చేసిన భక్తాదులు అందరికీ ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆలయ సిబ్బంది అన్ని జాగ్రత్తలు తీసుకున్నారు. భక్తుల రద్దీ దృష్ట్యా క్యూలైన్లను ఏర్పాటు చేశారు, మరియు సుదూర ప్రాంతాల నుంచి వచ్చే భక్తుల కోసం అల్పాహారం మరియు మధ్యాహ్న భోజన వసతిని ఏర్పాటు చేశారు. అంతేకాకుండా గత రెండు సంవత్సరాల నుండి ఆలయ ప్రధాన అర్చకులు కంపమల్ల సురేష్ శర్మ, కంపమల్ల నారాయణ శర్మ, ఈవో రామక్రిష్ణ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం మరియు రక్తదాన శిబిరం నిర్వహిస్తున్నామని తెలిపారు.

# బస్సు ప్రమాదంలో మరణించిన వారి మృతదేహాలను బాధిత కుటుంబాలకు అందజేశాం

**జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి**

**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ అక్టోబర్ 26)**
డీఎన్ఏ పరీక్షలు పూర్తయ్యాక, గుర్తింపు నిర్ధారణ అనంతరం సంబంధిత బాధిత కుటుంబాలకు మృతదేహాలను అందజేసి, వారి స్వగృహాలకు అంబులెన్స్‌లలో పంపించామని జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి తెలిపారు.ఇటీవలి చిన్నటేకూరు సమీపంలో జరిగిన ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు ప్రమాదంలో మరణించిన వారి డీఎన్ఏ పరీక్షలు పూర్తయ్యాయి. గుర్తింపు నిర్ధారణ తర్వాత కలెక్టర్, ఎస్పీ పర్యవేక్షణలో మృతదేహాలను కుటుంబాలకు అందజేసి, అంబులెన్స్‌లలో వారి స్వగ్రామాలకు తరలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, “వి కావేరి ట్రావెల్స్ బస్సు ప్రమాదంలో మొత్తం 19 మంది దుర్మరణం పాలయ్యారు. మరణించిన వారి ఫోరెన్సిక్ నమూనాలు, వారి బంధువుల డీఎన్ఏ నమూనాలతో విజయవాడ ఎఫ్ఎస్ఎల్ ల్యాబ్‌లో పరీక్షించగా అన్ని నమూనాలు సరిపోలినట్లు నివేదికలు అందాయి,” అని తెలిపారు.ఉదయం నుండి మధ్యాహ్నం వరకు 10 మృతదేహాలను 7 కుటుంబాలకు





అందజేశామని, మిగతా 7 మృతదేహాలను ఈ రోజు మధ్యాహ్నం 3 గంటల నుండి రాత్రి 8 గంటల మధ్య వారి కుటుంబ సభ్యులు రాగానే అందజేస్తామని అన్నారు. రేపు రాబోయే కుటుంబ సభ్యులకు కూడా మృతదేహాలను హ్యాండోవర్ చేసేలా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు.గుర్తించని ఒక మృతదేహం సంబంధించి పోలీసుల సహాయంతో ఆ వ్యక్తి “త్రిమూర్తులు” అని గుర్తించామని, వారి కుటుంబ సభ్యుల డీఎన్ఏ నమూనాలను ఈ ఉదయం సేకరించామని, రేపు ఫలితాలు రాగానే మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అందజేస్తామని కలెక్టర్ వివరించారు.బీహార్ రాష్ట్రానికి చెందిన 48 సంవత్సరాల వయస్సు గల అమృత్‌కుమార్ కుటుంబ సభ్యులు ఇక్కడే దహన సంస్కారాలు నిర్వహించారని, మున్సిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో అవసరమైన ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు.అలాగే, బాధిత కుటుంబాలకు ఎక్స్‌గ్రేషియా (పరిహారం) అందించడానికి సంబంధిత కుటుంబాల బ్యాంక్ ఖాతా వివరాలు సేకరించి ప్రభుత్వానికి నివేదిక పంపిస్తున్నామని జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి తెలిపారు.

# 36వ వార్డు ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**నంద్యాల అక్టోబర్ 26 (రిపబ్లిక్ న్యూస్) :**
36 వార్డ్ ప్రజలు వ్యక్తిగత గోప్యత పై సచివాలయ అడ్మిన్ జయవర్ధన్ రెడ్డి కి నంద్యాల ప్రజా చైతన్య వేదిక కన్వీనర్ దేరెంగుల చంద్రశేఖర్ వినతిపత్రం అందించటం జరిగింది. ఈ సందర్భంగా చంద్రశేఖర్ మాట్లాడుతూ 36 వ వార్డ్ టిడిపి ఇన్చార్జ్ అని చెప్పుకుంటున్న మారుతి ప్రసాద్ మీద 2018 లోనే ఎఫ్ఐఆర్ నెంబర్ 237/2018 సెక్షన్ 420, 465, 468 క్రింద చీటింగ్ ఫోర్జరీ కేసు నమోదు చేసి కోర్టులో ప్రవేశపెట్టగా నేరం రుజువు కావడంతో న్యాయమూర్తి శిక్ష వేసి సబ్ జైలుకు తరలించారన్నారు ఇలాంటి నేర చరిత్ర ఉన్న వ్యక్తి 36 వ వార్డులో టిడిపి పార్టీ సంక్షేమ పథకాల పేరుతో ఇంటింటికి తిరుగుతూ ప్రజల ఆధార్ కార్డుల జిరాక్స్ కాపీలు తీసుకోవడంతోపాటు తమ వ్యక్తిగత సమాచారాన్ని కూడా సేకరిస్తున్నాడని ఆరోపించారు. గతంలో కీర్తిశేషు కాశయ్య 2012లో చనిపోతే 2017 లో కాశయ్య ఆధార్ కార్డులో అతని ఫోటో మార్చి తన పేరు మీద ఉన్న 12 సెంట స్థలాన్ని మారుతి ప్రసాద్ తన పేరు మీద దొంగ రిజిస్టర్ చేసుకొని అమ్ముకున్నాడని ఆరోపించారు కనుక వార్డులో ప్రజలు వ్యక్తిగత సమాచారం విషయంలో అప్రమత్తంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని అడ్మిన్ ను కోరారు మారుతి ప్రసాద్ మీద చేసిన ప్రతి ఆరోపణకు ఆధారలతో సహా ఎక్కడైనా నిరూపించడానికి నేను సిద్ధంగా ఉన్నాను. గతంలో ప్రజా సమస్యల మీద ఎన్నో పోరాటాలు చేసిన నామీద క్రియేటివ్ సర్వీస్ సొసైటీ మీద చేసిన ఆరోపణలను నిరూపించే వరకు నిన్ను వదిలే ప్రసక్తే లేదు. నేను న్యాయపోరాటానికి దిగితే ఎలా ఉంటుందో నీకు తెలియజేయాలంటే గతంలో రోడ్ల విస్తరణ పనులు



చేయకపోవడం వలన ప్రజలు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారు అని తెలిసి 2010లోనే రోడ్ల విస్తరణ పనులు చేపట్టాలని కార్యక్రమాలు చేపట్టినప్పుడు ఈ అంశం చాలా జఠిలమైనదని ఇది వదిలేసి సేవా కార్యక్రమాలతో ముందుకు నడవాలని చెప్పిన ప్రజలకు న్యాయం జరగాలని 2016లో మున్సిపల్ ఆఫీస్ ఎదురుగా రోడ్ల విస్తరణ పనులు చేపట్టాలని 25 రోజులు రిలే నిరాహార దీక్షలు చేసి ఆఖరి రోజు మున్సిపల్ కౌన్సిల్ సమావేశాన్ని విద్యార్థులతో, ప్రజా సంఘాలతో కలిసి అడ్డుకొని మున్సిపల్ చైర్మన్ దేశం సులోచన కి వినతి పత్రం అందించి పోరాటం చేశాను గాని ఎక్కడ వెనకడుగు వేయలేదు. అలాగే నాపై చేసినా ఆరోపణలు నిరూపించడానికి మీకు కూడా సెప్టెంబర్ 1వ తేదీ రెండు వారాల సమయం ఇచ్చి సెప్టెంబర్ 14వ తేదీన ప్రజాక్షేత్రం ఏర్పాటు చేస్తానని అక్కడికి వచ్చి నాపై చేసిన విమర్శలు నిరూపించవచ్చని చెబితే అక్కడికి వచ్చే దమ్ము లేక నీ తమ్మునితో నాపై రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేయించి ఈ అంశాన్ని పక్కదారి పట్టించాలని నీ చెత్త ఆలోచనలు నాకు తెలుసు కాబట్టి నేను సమన్వయం పాటిస్తున్నాను. ఇప్పుడు కూడా చెప్తున్నాను మీరు నాపై చేసినా ఆరోపణలనైనా నిరూపించాలి లేకపోతే బహిరంగ క్షమాపణ అయినా చెప్పాలి అంతవరకు మిమ్మల్ని వదిలే ప్రసక్తే లేదని దేరంగుల చంద్రశేఖర్ హెచ్చరించారు

# కొండమనాయునిపల్లి లో పోలీసులు కార్డన్ సెర్చ్



**అవుకు అక్టోబర్ 26 (రిపబ్లిక్ న్యూస్)**
అవుకు మండలం కొండమనాయునిపల్లి గ్రామంలో ఎస్ఐ రాజారెడ్డి పోలీస్ సిబ్బందితో కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించారు. ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు గ్రామంలోని అనుమానాస్పద ప్రదేశాలను తనిఖీలు చేపట్టారు. గ్రామంలో నాటుసారా తయారీ, విక్రయము వంటి చట్టవ్యతిరేక కార్యకలాపాలు ఎవరైనా నిర్వహిస్తే వారి పై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గ్రామ ప్రజలకు రాబోయే తుఫానుల నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలని, పాతబడిన ఇళ్లలో నివసించరాదని, వాగులు దాటే సమయంలో జాగ్రత్తలు తీసుకోవాలని గ్రామస్తులకు పోలీసులు సూచించారు.

printed and published by B.Nagendra on behalf of m/s bojja publications # 14-73, Nelliveedhi, Nandyal District, Nadyal printed at Shop No:26, Sri Nidhi Tiffen Centere Opp, Srinivasa Complex, Nandyal (Dist) AP. pin-code - 518501. EDITOR: BOJJANAGENDRA, RNI No: RNI No:/2023/87888 Phone No: +91 99488 14188, Email id: prajarepublic@gmali.com